


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 12 జనవరి 2026

పేజీలు 17

తెదేపా అధిష్టానం ఫుల్ సీరియస్

ఇది టిడిపి మహిళ రాష్ట్ర లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వ్యవహారం

బెడిసి కొట్టిన భో " ఫిర్యాదు

ఆ స్థలం పంచాయతీదే అంటూ అధికారులు స్వాధీనం

# స్వప్నకు పదవి గండం!?




**అనంతపురం, మేజర్ న్యూస్ :**

**తాడు ఉంది బొంగరం ఉంది ఆ బొంగరాన్ని ఆ తాడుతో గిరగిరా తిప్పింది ఎవరు అంటే మాత్రం వారి వద్ద సమాధానం లేదు. అంతా తెలిసిన అందరికీ తెలిసిన పై అధిష్టానాన్ని తికమకకు గురి చేసేలా ఆ స్థలం తమదేనని స్థానిక అధికార పార్టీ నాయకులే కబ్జా చేస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు జిల్లా కలెక్టర్ తో పాటు ఏకంగా నారా లోకేష్ వరకు కూడా పోయింది. దీంతో జిల్లాలో స్పందించాల్సిన జిల్లా కలెక్టర్ తనదైన రీతిలోనే స్పందించారు.**

## స్థల కైవసం కోసం అనుచరులతో హల్ చల్ ప్రభుత్వ ఆదేశాలు ధిక్కరణ

ఎందుకంటే ఫిర్యాదు ఇచ్చింది కూడా సామాన్య వ్యక్తి కాదని ఆమె రాష్ట్ర లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ కావడంతో వేగంగా విచారణ సాగించారు. ఆ విచారణ కాస్త ఆ స్థలం తమది తమది అని చెప్పుకుంటున్న వారి ఇద్దరిదీ కాదని స్పష్టంగా అధికారులు తేల్చేశారు. దీంతో మొత్తానికి ఆ భో "వ్యవహారం భెడిసి కొట్టింది. అయినా చింత



ఆ స్థలం ఓపెన్ స్థలంగా పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులకు పంపిన లేఖ

చచ్చినా పులుపు చావలేదు అన్నట్లుగా పంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకున్న స్థలాన్ని ఏకంగా ఆమె తన అనుచరులతో వెళ్లి మళ్లీ స్వాధీనం వైపుగా అడుగులేసింది. ఆవివరాలను ఒకసారి పరిశీలిస్తే... అనంతపురం రూరల్ ఏ నారాయణ పురం గ్రామపంచాయతీలోనీ సర్వేనెంబర్ 179 నందలి ఓపెన్ ప్లేస్ స్థలం ఉంది.

ఆ స్థలమే ఆమెది అన్నట్లుగా అందరికీ ఫిర్యాదు చేసింది. అయితే పంచాయతీ అధికారులు మాత్రం ఆ స్థలం తమదేనని అది ఓపెన్ స్థలమని స్పష్టంగా చెప్పేస్తున్నారు. అయితే ఈ విషయం ఎలా బయటకు వచ్చింది అంటే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారులు విచారణ చేయగా ఆ విచారణలో భాగస్వాములుగా మారిన పంచాయతీ అధికారులు వారి వద్ద ఉన్న రికార్డులను మరింత క్షుణ్ణంగా పరిశీలన చేయగా అది పక్కాగా ఓపెన్ స్థలమని

మిగతా 3లో



# వడ్డే ఓబన్న దేశభక్తి..

## త్యాగనిరతి మనందరికీ స్ఫూర్తిదాయకం

**జగన్మోహన్ రెడ్డి కి ప్రతిపక్షహొదా లేకున్నా విద్వేషాలు అరాచకాలకు పాల్పడుతున్నారు: టిటిడి పై జగన్ కుట్రలు**

**వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే**

కదిరి, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధులు, ఏనాటి వీరుడు వడ్డే ఓబన్న బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాటం సాగించి చరిత్రలో నిలిచిపోయారని..ఆయన దేశభక్తి త్యాగనిరతి మనందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కొనియాడారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వడ్డెర కులస్తులు వడ్డే ఓబన్నను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓబన్న39 సంవత్సరాల వయసులో బ్రిటిష్ వారిని ఎదిరించి స్వాతంత్ర స్ఫూర్తిని నింపి దేశం కోసం ప్రాణాలర్పించారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇవ్వక పోయినా రాష్ట్రంలో అరాచకాలకు, విద్వేషాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మండిపడ్డారు.

మిగతా 2లో




# విద్యతోనే బీసీలు శాసించే స్థాయికి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**- ఎన్నికల హామీ మేరకు ఒడ్డే ఓబన్న జయంతికి శాశ్వత జీవో జారీ మంత్రి సవిత**

**-అనంతలో ఘనంగా వడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు**

బ్రిటిష్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రజల హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం నగరంలోని లలిత కళా పరిషత్ వేదిక గా ఘనంగా నిర్వహించారు.

04



# కాసుల కోసమే కాంట్రాక్ట..

**ఈ రహదారి నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేస్తున్న గుత్తేదారున్ని టచ్ చేసేందుకు ఎందుకు నగరపాలక సంస్థ ఉన్నతాధి కారులు గజగజలాడు తున్నారు..? పూర్తి పూర్వపరాలతో మరో కథనం.**

## ప్రధాన రహదారి నిర్మాణంలో తీవ్ర జాప్యం...

**రెండు కోట్ల రూపాయల కాంట్రాక్టులో అడుగడుగునా నిర్లక్ష్యం..**

**కంకర తేలిన రోడ్డుపై ప్రయాణం నరకప్రాయం..**

**అజమాయిషి చెయ్యలేమని బాహాటంగా చెబుతున్న మునిసిపల్ ఎస్ఈ**

**నెల నా పొద్దు నా జీతం నాకు వస్తే చాలు.. తనిఖీ చేసేందుకు సైతం ఆసక్తి చూపని వైనం..**

**ఇదీ.. హౌసింగ్ బోర్డ్ రామ్ నరేష్ ఫంక్షన్ హాల్ వద్దనున్న ప్రధాన రహదారి దుస్థితి..**

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

రహదారులు నాగరికతకు.. అభివృద్ధికి చిహ్నాలు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించాలన్న సంకల్పంతో కొట్లాది రూపాయలతో రహదారుల నిర్మాణానికి ఖర్చు చేస్తున్న విషయం విధితమే. సంకల్పం మాత్రమే ఘనంగా ఉంటే సరిపోదు. ఆచరణ కూడా అంతకుమించి ఉంటేనే ప్రజాదరణ పొందగలుగుతారన్నది యదార్థం. అయితే కొందరు స్వార్ధ గుత్తేదారుల కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరు గారి పోతోంది. అందుకు ప్రబల ఉదాహరణే..

మిగతా 2లో



వడ్డే ఓబన్న వీరత్వం,

# త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం

**జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు. రేనాటి వీరుడు వడ్డే ఓబన్న వీరత్వం త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. వడ్డే సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయకసర్కిల్ నుండి కణేకల్లు రోడ్డు లోని కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, వడ్డే సోదరులతో కలిసి ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న దేశభక్తి, ధైర్యసాహసాల గురించి ఈ తరం యువత తెలుసుకుని ఆయన బాటలో నడిచి, దేశ, సమాజ హితం కోసం తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్డే సంఘం తాలూకా అధ్యక్షులు గోవిందు,

మిగతా 2లో

# వడ్డే ఓబన్న దేశభక్తి..

మొదటి పేజీ తరువాయి

సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. అయితే జగన్మోహన్ రెడ్డి మత ప్రచారాలను ప్రోత్సహిస్తూ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి టిటిడి, హిందూ ధార్మిక సంస్థలపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారే మద్యం సీసాలు పెడతారు అల్లరి చేయాలని చూస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుంచపు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు జే.వి. రమణ కదిరి ఉద్యో గుల నాయకులు సోమశేఖర్, మురళి, మునిస్వామి, రామాంజనేయులు, ఆది ,వెంకటరమణ ఖాద్రి వడ్డెర సంఘం నాయకులు డాబా గంగయ్య, చంద్ర, సైదాపురం రమణ, గంగరాజు, రమణమ్మ రామకృష్ణ, టీడీపీ, బీజేపి నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం

మొదటి పేజీ తరువాయి

పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, గురుమూర్తి , జయణ్ణ, కేశవ, సుదర్శన్, గోవిందప్ప, గోనబావి దురుగన్నతో పాటు మార్కెట్ కమిటీ చేర్మెన్ హనుమంతరెడ్డి, పద్మశాలి డైరెక్టర్ పురుషోత్తం, చేనేత సంఘం మాజీ డైరెక్టర్ టంకశాల హనుమంతు, పసుపులేటి రాజు, మాజీ కౌన్సిలర్ బండి భారతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్ ఈ

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు సమస్యలపై పరిష్కరించేందుకు నేడు డయల్ యువర్ ఎస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా డయల్ యువర్ ఎస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ వినియోగం శాఖ పరమైన సమస్యలు ఎదురైన నేపథ్యంలో వాటిని పరిష్కరించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు ఈ నంబర్లకు 08554 272943, 91547 90350 సంప్రదించాలని కోరారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదంతో మోపుతాం

**పేకాట రాయులపై ప్రత్యేక దృష్టి సారిస్తాం**

**అసాంఘిక శక్తుల పట్ల నిరంతరం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం**

**మేజర్ న్యూస్ తో రాయదుర్గం గ్రామీణ సిఐ కే.వెంకటరమణ**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** నియోజవర్గ వ్యాప్తంగా అసాంఘిక శక్తుల పట్ల నిరంతర నిఘాతో పాటు, అసాంఘిక శక్తులు పట్ల ఉక్కు పాదం మోపుతామని రాయదుర్గం గ్రామీణ సిఐ కే. వెంకటరమణ అన్నారు.. ఆదివారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ నియోజవర్గ వ్యాప్తంగా ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహిస్తూ ప్రజల మన్నలు వాళ్ళు పొందుతున్న సిఐ వెంకటరమణ, నేర నియంత్రణ పట్ల ఆయన పనిచేస్తున్న, సేవకు గౌరవంగా రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా అవార్డులు అందుకున్న విషయం విధితమే... ఈ నేపథ్యంలో శభాష్ వెంకటరమణ అంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనకు మన్నవలు అందుతున్నాయి.

## నేడు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య**



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నేడు ( సోమవారం ) కందుల కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. ఆదివారం సంబంధిత వివరాలను ఏవో హెచ్. పెన్నయ్య వెల్లడించారు. కొట్టాలపల్లి ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రం తహసిల్దార్ కార్యాలయం వెనుక వ్యవసాయ గోదాములో ప్రారంభించనున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రం ఉదయం 11గంటలకు ప్రారంభిస్తున్నట్లు, మండల వ్యాప్తంగా రైతులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.





## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

**: ఎస్పీ సతీష్ కుమార్ - తిలక్ నగర్ లో కార్డెన్ సర్చ్...**

**- 60 ద్విచక్రవాహనాలు, ఆరు ఆటోలు సీజ్...**

**లేపాక్షి మేజర్ న్యూస్:-** లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధి లో గల పులమతి పంచాయతీ తిలక్ నగర్ గ్రామంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ నగర్ లో గల ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల రికార్డులను పరిశీలించారు. ఇందులో సరైన రికార్డులు లేని 60 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా ఆరు ఆటోలను సీజ్ చేశారు. 120 మంది పోలీసులతో కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా చట్టానికి లోబడే వ్యవహరించాల్సిందేనని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. గత రెండు, మూడు నెలలనుగా జిల్లాలో నేరాలను నియంత్రించే లక్ష్యంతో ఈ కార్డెన్ చర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే హిందూపురం వన్ టౌన్ పరిధిలోని గుడ్డం కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించామని అదే క్రమంలో ఆదివా రం ఉదయం హిందూపురం రూరల్ పరిధి లేపాక్షి మండలంలోని పులిమతి పంచాయతీలో గల తిలక్ నగర్ లో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు చెప్పారు,కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అక్కడ నుంచి ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసే సమయంలో పూర్తి పత్రాలు తప్పనిసరిగా పరిశీలించుకుని తీసుకోవాల న్నారు. నేరాలకు పాల్పడిన వారి వాహనాలు కొనుగోలు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గాని నేరం జరిగే అవకాశం గానీ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలిపారు ,ప్రజలు ఎలాంటి గొడవలు సమస్యల్లోకి వెళ్లకుండా కలిసికట్టుగా అందరూ ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, హిందూపురం డిఎస్పి కేవీ మహేష్, సిఐలు జనార్దన్, రాజగోపాల్ నాయుడు,రాజ్ కుమార్, ఎస్ఐలు నరేంద్ర, శ్రీధర్ స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాసుల కోసమే కాంట్రాక్ట్...

మొదటి పేజీ తరువాయి



హౌసింగ్ బోర్డ్ రాంనగర్ ఫంక్షన్ హాల్ పక్కనున్న ప్రధాన రహదారి. ఈ రహదారి నిర్మాణానికి దాదాపు రెండు కోట్ల రూపాయలు వ్యయం చేస్తూ కాంట్రాక్టర్లు నగరపాలక సంస్థ పనులు అప్పగించింది. కాంట్రాక్ట్ దక్కించుకోవడంలో ఉన్న ఆసక్తి ఆ గుత్తేదారుడికి రహదారి పూర్తి చేయడంలో లేకపోయింది. కాంట్రాక్ట్ దక్కగానే దాదాపు రెండు కిలోమీటర్ల పొడుగునా.. ఎక్కడికక్కడ రహదారిని చెక్కేసి.. కంకర్రాలను, నుసి కంకర ను గుట్టలుగా వేసేశారు. ఫలితంగా ఈ రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. నిత్యం వేలాదిమంది ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం అంటే మరింత దుర్భరంగా మారింది. దీంతో ఈ రహదారిపై ప్రయాణిస్తున్న సందర్భంలో మున్సిపల్ అధికారుల తీరు గుత్తేదారుని నిర్లక్ష్యం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని నగర పాలక సంస్థ ఎస్ ఈ దృష్టికి తీసుకెళ్లగా కనీస అజమాయిషి చేయలేమని ఆయన చెప్పిన సమాధానం నివ్వెరబోయేలా చేసింది.

**నెల నాపొద్దు నా జీతం నాకొస్తే చాలు..**

**ఎస్ఈ రాజశేఖర్..**



బాధ్యతాయుత పదవిలో కలిగిన ఆ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ అధికారి రెండు కోట్లకు సంబంధించిన రహదారి కాంట్రాక్టు చెప్పిన సమాధానం విడ్డూరంగా ఉంది. కర్నూల్ లో తంతే ఇక్కడ పడ్డ. ఇప్పుడు ఇక్కడ తంతే శ్రీకాకుళం వెళ్లాలా..? అంటూ ఈ రహదారి నిర్మాణ పరిస్థితిపై కనీస తనిఖీ చేసేందుకు కూడా సదరు ఎస్ ఈ ఆసక్తి చూపకపోగా పై పేర్కొన్న వ్యాఖ్యలు.. బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది..

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంట పండిస్తున్న రైతుకు ప్రశంసా పత్రం అందజేసిన "ఎకాలజీ సెంటరు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** యాక్షన్ ఫ్రేటర్న్ ఎకాలజీ సెంటర్ అనంతపురం నందు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైవి మల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను నిబద్ధతతో పాటిస్తూ, రసాయన రహిత వ్యవసాయము ద్వారా భూసారాన్ని కాపాడుతూ, ఆరోగ్యకరమైన పంటలను పండిస్తూ, జీవవైవిద్యాన్ని సంరక్షిస్తూ, ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచినందుకు బెలుగుప్ప మండలం శిర్పి గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు బసవరాజుకు ప్రశంసా పత్రం అందజేయడం జరిగిందన్నారు. వీరు పాటిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, కృషి, ఇతర రైతులకు మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బసవరాజు మాట్లాడుతూ నాకున్న పొలంలో ప్రకృతి వ్యవసాయం చేయబట్టి మూడు సంవత్సరాలు అవుతుందని, నాకు ఉండే ఐదు ఎకరాలలో, రెండు ఎకరాలు కాయగూరలు, ఆకుకూరలు పండించడం జరిగిందని, మిగిలిన పొలంలో మిరప, వంకాయ, టమాటో, మునగా, అలగిరి మునగ, సాగు చేయడం జరుగుతుందని, మా పొలాలకు ఎటువంటి రసాయన ఎరువులు వేయకుండా, జీవామృతము, ఘనజీవామృతము, పుల్లటి మజ్జిగ వాడి పంటను సాగు చేస్తున్నానని, మరల మా భూమికి 16 రకాల పోషకాలు కావాలని వేపచెక్క, కానుగ, చెక్క, ఆముదం చెక్క ఎరువులను భూమికి వాడుతున్నానన్నారు. ఇలా ప్రకృతి వ్యవసాయం చేసి ఎలాంటి రసాయనాలు వాడు నందున నాకు ఎకాలజీ సెంటర్ వారు ప్రశంస పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎకాలజీ సెంటర్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గవి మఠంలో ఈ నెల 14న సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గవి మఠ సంస్థానం ఆధ్వర్యంలో జనవరి 14వ తేదీన మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు గవి మఠం సహాయ కమిషనర్ కె. రాణి తెలిపారు. ఆదివారం ముగ్గుల పోటీలకు సంబంధించి వివరాలను సహాయ కమిషనర్ వెల్లడించారు. ఈ నెల 14వ తేదీన ఉదయం 11 గంటలకు గవి మఠం ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు, గ్రామ మహిళల్లో తెలుగింటి సంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతిగా 3వేల రూపాయలు, రెండవ బహుమతిగా 2వేల రూపాయలు, మూడో బహుమతిగా 1 వెయ్యి రూపాయల నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే ఔత్సాహిక మహిళలు వారి ఆధార్ కార్డు జిరాక్స్ గవి మఠం కార్యాలయంలో ఈ నెల 13వ తేదీన అందించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సహాయ కమిషనర్ కె రాణి తెలిపారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆమిద్యాల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం సవేరా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆమిదాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు వైద్య శిబిరానికి హాజరైన 200 మంది బాధితులకు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరానికి వచ్చిన బాధితులకు కంటి పరీక్షలు, బిపి, షుగర్, గుండెకు సంబంధించి ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. రోగులకు అందుబాటులో ఉన్న మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెన్న, అజయ్, అబ్దుల్, శేఖర్, నీలకంఠ, అంజి, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక శాఖ నిద్రలోనా?

## పట్టణంలో పెరిగిపోతున్న అపరిశుభ్రత

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంరోజు రోజుకి అభివృద్ధి వైపు సాగుతున్నప్పటికీ అపరిశుభ్రత సమస్య మాత్రం తీవ్ర స్థాయికి చేరింది. ప్రధాన రహదారులు వార్డు వీధులు బస్టాండ్ పరిసరాలు ప్రాంతాలు చెత్త కుప్పలతో నిండిపోతున్నాయి. ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోవడం వలన దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.పట్టణం లో రోజు రోజుకి చెత్తసేకరణ సక్రమంగా జరగకపోవడంతో దోమల బెడద విపరీతంగా పెరిగింది. ఫలితంగా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలపట్ల భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పాఠశాలు, హాస్పిటల్స్,పరిసరాల అపరిశుభ్రంగా మారడం ఆందోళన కలిగించే విషయం.చిన్నపిల్లలు, వృద్ధులు ఈ పరిస్థితులు వల్ల ఎక్కువ గా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది.పట్టణం లో పరిశుభ్రత నిర్వహణ సంబందించిన నిధులు ఉన్నపటికీ అవి సరైన విదంగా వినియోగం కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న



కళ్యాణదుర్గంలో ఆ కార్యక్రమం కేవలం కాగితానికే పరిమితం అయిందన్న విమర్శలు ఉన్నాయి. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పురపాలక శాఖ అధికారులు స్పందించకపోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది.ఇకనైనా సంబంధించిన అధికారులు స్పందించి రోజువారి చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణ చర్యలు, పారిశుద్ధ సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ వంటివి కట్టు దిట్టంగా అమలు చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అపరిశుభ్ర ను నిర్లక్ష్యం చేస్తే అది రేపటి రోజుల్లో పెద్ద ఆరోగ్య సంక్షోభానికి దారి తీస్తుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# 13న, తొలి సారిగా గుంతకల్లు డివిజన్ తో సమావేశమవుతున్న దక్షిణ కోస్తా రైల్వే జిఎం..




గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: భారతీయ రైల్వేలో కొత్తగా ఏర్పడనున్న దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్, ఆయా విభాగాలకు చెందిన ప్రధానాధిపతులతో కలిసి ఈనెల 13న గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, డివిజన్ అధికార యంత్రాంగం తో తొలిసారిగా సమావేశం కానున్నట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవచ్చింది. కేంద్రఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 01న, 2026-27 ఆర్థిక సంవత్సరపు కేంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. అంతకు ముందే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ కు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఈనేపథ్యంలో జీఎం సందీప్ మాథూర్, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, గుంతకల్లు రైల్వే డివిజన్ డి ఆర్ ఎం సిఎస్. గుప్తా, డివిజన్ కు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులతో, అధికార యంత్రాంగంతో ఆన్ లైన్ ద్వారా సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# స్వప్నకు పదవి గండం!?

▸▸ మొదటి పేజీ తరువాయి



తెలిసిపోయింది. అందుకు సంబంధించిన ఆర్ సి నెంబర్ 01-2026( ఏ ఎన్ పి జి పి ) 07-01-2026. ఏ నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 179 ఓపెన్ స్థలంగా నివేదికను ఎమ్మార్వో కు , ఎమ్మార్వో తరపునుండి వారి వారి రికార్డుల మేరకు ఆర్ సి నెంబర్ బి-01-2025, తేదీ-01-01- 2026. ఆ ఓపెన్ స్థలం కు సంబంధించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. అది కూడా పంచాయతీ రికార్డుల మేరకు 179లో కొంత భాగం, 188-2 రెండు కూడా అక్రమ లేఅవుట్లలో ఓపెన్ స్పేస్‌గా అది పంచాయతీకి సంబంధించిందిగా స్పష్టంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.ఇలా అధిష్టానాన్ని కూడా తప్పుడు వినతులతో ఎవరికో రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నాలు చేసి తీరా ఆమె తన పదవిని కూడా కోల్పోయే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. అధికార పార్టీలో ఉండి అధికార నేతలపైనే ఫిర్యాదులు ఇవ్వడమే ప్రస్తుతం ఆమెకు పదవి గండం ఖాయమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

# పెన్నహోబిలంలో ఈ నెల 14వ తేదీన... సంక్రాంతి ముగ్గుల పోటీలు

## దేవాలయ కార్యనిర్మాణ అధికారి సి ఎన్ తిరుమలరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు పెన్నహోబిలం ఈవో సి ఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలకు సంబంధించి పూర్తి వివరాలను దేవాలయ కార్య నిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి వెల్లడించారు. ముగ్గుల పోటీలు జనవరి 14వ తేదీ ఉదయం 11గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక మహిళలు, యువతులు, బాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని సూచించారు. సంక్రాంతి సంస్కృతి, సాంప్రదాయాలు, భక్తి భావం ప్రతిబింబించే ముగ్గులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ బహుమతిగా రూ. 3000లు, ద్వితీయ బహుమతిగా రూ.2000లు ప్రకటించినట్లు గుర్తు చేశారు. మన సాంప్రదాయాలను పరిరక్షిస్తూ, యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొనే ఔత్సాహిక మహిళలు ఆధార్ కార్డు నకలు తీసుకుని దేవస్థానం కార్యాలయము నందు సమర్పించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# దర్గా హొన్నూర్ లో హిందూ సమ్మేళనం



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలందర్గా హొన్నూర్ లో హిందూ సమ్మేళన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిరియూరు, శంకరానంద స్వాముల వారి ప్రవచనాల్లో మాజీ సర్పంచ్ వై కేశప్ప పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు సిగరెట్లు అమ్మిన వ్యాపారికి జారిమానా



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** కనేకల్లు పట్టణంలోని పల్లవి జనరల్ స్టోర్ దుకాణంలో అధిక ధరలకు సిగరెట్ ప్యాక్ అమ్మడం జరిగిందని లీగల్ మెట్రోలజీ చట్టం ప్రకారం కేసు నమోదు, రూ.10వేలు అపరదా రుసుము ఆన్లైన్ ద్వారా కట్టించడం జరిగిందని తూనికల కొలతల శాఖ అధికారి వై జి శంకర్ తెలిపారు. ఆదివారం బొమ్మనహాళ్లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తూకాలలో మోసం చేస్తేకేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే గుంతకల్ డివిజన్ పరిధిలోని అన్ని షాపులపై దాడులు నిర్వహిస్తున్నామన్నారు. తూనికలలో మోసం చేసిన, అధిక ధరలకు అమ్మిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# పురాతన ఆలయ పునరుద్ధరణకు చర్యలు

**హైదరాబాద్ తాడిపత్రి నగరాల నుండి ప్రత్యేక బృందాలు రాక**

**అతి ప్రాచీన శివలింగమును పునరుద్ధరించిన హ్యూమన్ రైట్స్ కమిటీ**

**తమవంతుగా సహాయ సహకారాలు అందించిన స్థానిక భక్తులు**

**మాజీ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ నీట్టూరు నాగిరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలన**







**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి నిట్టూరు గ్రామ కేంద్రం నడివడ్డున కోనేటిలో వెలసిన అతి పురాతన శివలింగములు ఆదివారం హైదరాబాదు తాడిపత్రి నగరాల హ్యూమన్ రైట్స్ సభ్యులు పునరుద్ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత వారం సామాజిక మాధ్యమాలలో యాడికి మండలం నీట్టూరు గ్రామం నడిబొడ్డున ఉన్న కోనేటి లో అతి ప్రాచీనమైన శివాలయము ఉన్నదని అయితే వాటి ఆలనా పాలన చూసేవారు లేకుండా, పూజ పురస్కారాలకు నోచుకోకుండా చాలా కాలం నుండి నిరాధారణకు గురైనట్లు ఓ భక్తుడు సామాజిక మాధ్యమంలో సమాచారము చేరవేయడంతో హైదరాబాదులోని హ్యూమన్ రైట్స్ సభ్యులు ఆదివారం తరలివచ్చి పర్యవేక్షించారు. చాలా కాలం నుండి వెలిసిన అతి ప్రాచీన శివాలయమును భక్తుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఇప్పటివరకు గురించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆ ఆలయమును ఆధునికరించే దిశగా అడుగులు వేశారు. అందుకు స్థానిక భక్తులు వారికి సహాయ సహకారాలు అందించారు.



# పెట్రేగిపోతున్న మట్టి మాఫియా

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం వేప రాల చెరువు నుండి స్థానిక వైసీపీ నాయకులు గత పది రోజుల నుండి యతేచ్చ గా మట్టి తరలిస్తు పెట్రాగిపోతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు మట్టిని టిప్పర్ల ద్వారా కర్ణాటక సరిహద్దున మొలకమూరు బళ్లారి తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు గత పది రోజుల నుండి మట్టి తరలిస్తున్న విషయాన్ని స్థానిక అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకోలేదని పేర్కొన్నారు దీంతో శనివారం రాత్రి గ్రామస్తులు మూకుమ్మడిగా వెళ్లి చెరువులో మట్టిని తరలిస్తున్న జెసిపి టిప్పర్లను అడ్డుకోవడంతో వైసీపీ నాయకులకు గ్రామస్తులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది దీంతో కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడ చేరుకొని ఇరువర్గాల వారికి సర్ది చెప్పి పంపించేసినట్లు అయితే మట్టి తరలిస్తున్న వాహనాలను విడిచిపెట్టినట్లు వారు ఆరోపించారు దీంతో గ్రామ ప్రజలు అధికారులపై అనుమానం వ్యక్తం చేశారు అధికారులకు సంబంధం లేకుంటే గ్రామస్తులు పట్టించిన వాహనాలను ఎందుకు వదిలేసినట్లని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేపరాల చెరువు నుండి మట్టి తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఉరవకొండలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్న నక్కలపల్లి వడ్డర్లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రజల హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఉరవకొండలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండలం నక్కలపల్లి గ్రామ వడ్డే కులస్తులు పాల్గొన్నారు. అనంతరం వడ్డెర్ల మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటీషర్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని వారు కొనియాడారు. అమరజీవులు వడ్డే ఓబన్న 219వ జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించుకోవడం ఎంతగానో సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతి రాష్ట్ర వేడుకగా ప్రకటించినప్పుడు మొదటి కార్యక్రమం గుంటూరు నందు జరిగిందని, ఇప్పుడు రాష్ట్రస్థాయి వేడుకలు అనంతపురము జిల్లాలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ర్యాలీ (ఊరేగింపు) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, దేవప్ప, రామాంజనేయులు, ఎర్రి స్వామి, వెంకటేశులు, చంద్ర, గణేష్, నాగరాజు, గోవింద, రామకృష్ణ, రమేష్, తిమ్మప్ప, ఎర్రి స్వామి, రవి, సాయి, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బీసీలు శాసించే స్థాయికి





**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**- ఎన్నికల హామీ మేరకు ఒడ్డే ఓబన్న జయంతికి శాశ్వత జీవో జారీ మంత్రి సవిత**

**-అనంతలో ఘనంగా వడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బ్రిటిష్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రజల హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం నగరంలోని లలిత కళా పరిషత్ వేదికగా ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ, అనంతపురం, హిందుపురం ఎంపీలు అంబికా లక్ష్మీ నారాయణ, పార్థసారథి, అర్బన్ ఎమ్మెల్యే , సభాధ్యక్షులు దగ్గుపాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, వడ్డర్ల కార్పొరేషన్ చైర్మన్ మల్లెల మురళి, బిసి సంక్షేమ శాఖ సంచాలకులు వీసీ అండ్ ఎండీ మల్లిఖార్జున, అనంతపురము జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర రావు, దేవళ్ళ మురళి,వడ్డె అంజనప్ప, మల్లెల జయరాం, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు, వడ్డెర సంఘ ప్రతినిధులు, బిసి కులాల ప్రతినిధులు, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి రామ్మోహన్, అహుడా సెక్రటరీ రామకృష్ణారెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఖుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడి రామ సుబ్బారెడ్డి, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ...** విద్యతోనే బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి చేరుకోగలరని స్పష్టంచేశారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటీషర్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని వారు కొనియాడారు. అమరజీవులు వడ్డే ఓబన్న 129 వ జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతి రాష్ట్ర వేడుకగా ప్రకటించినప్పుడు మొదటి కార్యక్రమం గుంటూరులో నిర్వహించుకున్నామని, ఇప్పుడు అనంతపురము జిల్లాలో నిర్వహించుకోవడం, అందరి సహకారం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వడ్డర్లకు ఇచ్చిన హామీ మేరకు వారికి మేలు చేయాలని నిబద్ధతతో వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా శాశ్వతంగా రాష్ట్ర వేడుకగా జరుపుకోవాలని జి.ఓ వచ్చేలా కృషి చేశారని కొనియాడారు. వడ్డర్లను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందని, బిసిలకు ఎంఎస్ఎమ్ఈ పార్కుల కేటాయింపులో రిజర్వేషన్ కల్పిస్తున్నామని అన్నారు. క్వారీలలో 15 శాతం వడ్డర్లకు రిజర్వేషన్ కల్పించడం హర్షించదగినదన్నారు. కూటమి ప్రభుత్వంలోనే బిసిలకు న్యాయం జరుగుతోందన్నారు. ఆదరణ 1,2ల అమలు చంద్రబాబు నాయుడు హయాంలో జరిగాయని, ఇప్పుడు ఆదరణ 3.ఓ కూడా పక్కాగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో వడ్డర్లకు పనిముట్లు ప్రాధాన్యతగా అందిస్తామని అన్నారు. బీసీల పక్షపాతి, బీసీలే శ్వాస, బీసీలే ధ్యాస, బీసీల అభివృద్ధే అభిలాషగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. బీసీ గురుకుల పాఠశాలల పునరుద్ధరణ పనులు చేపట్టాం, వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం అన్నారు. ఒకపక్క సంక్షేమ పథకాలు అందజేస్తూ, ఒక పక్క రాష్ట్రానికి సంపద సృష్టిస్తూ పరిశ్రమలు తీసుకొస్తు బిడ్డలకు ఉపాధి చూపించడానికి ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, క్యాబినెట్ ప్రజాప్రతినిధులు అందరూ కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి దశా దిశ మేరకు ఏదైతే జనాభా దామాషా ప్రకారం నిధులు విధులు కూడా కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నామని, అంతే కాకుండా బీసీల రక్షణ చట్టం కొరకు కూడా అడుగులు వేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగనంత అభివృద్ధి మన రాష్ట్రంలో జరుగుతున్నదన్న విషయం గుర్తు చేసారు.

**ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ...** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన రేనాటి వీరుడు అని కొనియాడారు. 1857 సిపాయిల తిరుగుబాటు కన్నా ముందుగానే రైతుల కష్టం దోపిడీకి గురి కాకూడదని, దేశ ప్రజలపై బ్రిటిష్ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడారని అన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ జిల్లా బీసీల గడ్డ అని, వడ్డే ఓబన్న 219 వ జయంతి రాష్ట్ర పండుగగా జరుపుకోవడం అదీ మన జిల్లాలో జరుపుకోవడం ఎంతో సంతోషం ఉందన్నారు. వడ్డర్ల యుగపురుషుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. వడ్డర్లు కూడా తాము ఎదిగేందుకు కృషి చేయాలని, విద్యావంతులు కావాలని అన్నారు. రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బిసిల సంక్షేమ ప్రభుత్వం అని దానికి నిదర్శనమే వడ్డే ఓబన్న జయంతి రాష్ట్ర వేడుకగా ప్రకటించిందని అన్నారు. వడ్డర్ల అభివృద్ధికి మైనింగ్ జీ.ఓ ద్వారా 15 శాతం కేటాయించడం నిదర్శనం అన్నారు. ఓబన్న గారి స్ఫూర్తిగా మనం నడుద్దామని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వడ్డె ఓబన్న జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలు అనంతపురము జిల్లాలో జరగడం ఎంతో సంతోషంగా ఉందని, మంత్రి సవిత కి ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడి ఉన్న వడ్డెర సోదరుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వారికి పనిముట్లు, మైనింగ్ రిజర్వేషన్ తదితర అంశాలను అమలు చేస్తోందని, పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహం అనివార్య కారణాల వలన ఏర్పాటు కాలేదు అని, వచ్చే సంవత్సరం వడ్డే ఓబన్న గారి విగ్రహావిష్కరణ చేసుకుందామని అన్నారు.ఎమ్మెల్యే మడకశిర ఎమ్.ఎస్ రాజు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు చైర్మన్, పలువురు వడ్డెర సంఘ ప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమం చివరలో మంత్రి చేతుల మీదుగా పలువురు వడ్డర్లకు సన్మానం చేయగా, మంత్రిని పలువురు వడ్డెర సోదర సోదరీమణులు, అధికారులు సముచితంగా సత్కరించారు.

---

**హిందూపురం స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆ అధికారిని రూటే సెపరేట్. అవినీతి అక్రమాల్లో మహాముదురు అంతే కాదు కాదండోయ్.... అతి పెద్ద తిమింగలమే. తిమ్మినీ బొమ్మిని చేయడంలో కూడా మహాదిట్ట... తాను ఎంత అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎవరికి దొరకననే ధైర్యమే... ఆ మేడంను అవినీతి అక్రమాల పరంగా మరింత ముందుకు నడిపిస్తుందేమో... అవినీతికి అడ్డదా రులు ఎంచుకోవడంలో ఆరితేరిపోయారు. కొందరి మహిళా ఉద్యోగనిల ముందు పురుష ఉద్యోగులు దిగదుడుపే. కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగి తనను ఎవరు చూడలేదన్నట్టును కుంటుంది...**




# అవినీతిలో ఆ'మేడం' మహాముదురు !

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/హిందూపురం మేజర్ న్యూస్:** ప్రస్తుతం హిందూపురం ఐసిడిఎస్ లో ఆ అధికారిని అదే సూత్రాన్ని పాటించినట్లు ఉంది. అనుకున్నదే తడవు అన్నంత పనే చేసేస్తున్నారన్న విమర్శలు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలోనే ఏ జిల్లాలోనూ ఎక్కడా లేని విధంగా సత్యసాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో అవినీతి అక్రమాలపై పలు పత్రికలలో కథనాలు రావడం తీవ్ర దుమారం రేపుతున్న ఆ మేడం లో మాత్రం కించెత్తు భయం కనిపించలేదనడానికి ఇటీవల చేసిన నిధుల గోల్మాలే. ఐసిడిఎస్ అకౌంట్లో ఉన్న సొమ్మును గోల్మాల్ చేయడంలో భాగంగా తనకు సన్నిహిత, నమ్మకస్తురాలైన ఓ డి సి కి చెందిన ఆది లక్ష్మమ్మ పర్సనల్ అకౌంట్లోకి ఏకంగా రూ. అరలక్షకు పైగా నిధులు మళ్లించి అక్రమార్చనకు ఒడిగట్టారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

**నిధులు గోల్మాల్ చేయడంలో వెన్నతో పెట్టిన విద్య**

**ఆ మేడం ఎక్కడ విధులు నిర్వహించిన అదే తంతు**

**హిందూపురం ఐసిడిఎస్ నుంచి అడ్డగోలుగా నిధులు మళ్లింపు**

**ఓ డి సి అంగన్వాడి వర్కర్ పర్సనల్ అకౌంట్ లోకి 55 వేలు జమ**

**హిందూపురం ఐసిడిఎస్ లో అవినీతి అక్రమాల బాగోతమిది**

**ఐసిడిఎస్ లో అవినీతికి కొత్తదారులు.....**

అవినీతికి పాల్పడాలన్న తమదైన శైలిలో తెలివితేటలు ఉపయోగించాలి. లేదంటే తమ ఉద్యోగాలకే ఎసరు వచ్చే ప్రమాదము లేకపోలేదు. అందుకే స్త్రీ శిశు సంక్షేమ శాఖ లోని కొందరు అధికారినిలు అవినీతి అక్రమాల్లో కొత్త పంతాలను ఎంచుకొని గుట్టు చప్పుడు కాకుండా నిధులు గోల్మాల్ చేస్తూ భారీగా పర్సులు నింపుకుంటున్నారన్న విమర్శలు ఆ శాఖ వర్గాలే పేర్కొనడం పలువురిని విష్మయానికి గురిచేస్తోంది. ఐసిడిఎస్ శాఖకు వచ్చిన నిధులను కాజేయడంలో భాగంగా ఫేక్ బిల్లులను సృష్టించడం లేదా తమ శాఖకు అనుబంధంగా ఉండే ఏజెన్సీలతో లోపాయకారి ఒప్పందాలు కుదుర్చుకొని వారి అకౌంట్ లోకి నిధులు జమ చేయడం తిరిగి అతిధులను తమ కుటుంబ సభ్యుల అకౌంట్లకి వేయించుకొని డ్రా చేసుకుని దోచేయడం.

**హిందూపురం ఐసిడిఎస్ అధికారిని తన సన్నిహితురాలు అకౌంట్ లోకి నిధులు మళ్లించి..**

హిందూపురం క్లస్టర్, ఓడిసి క్లస్టర్ వేర్వేరు... గతంలో హిందూపురంలో పనిచేస్తున్న ఆ అధికారిని ఓడిసిలో పనిచేస్తున్నప్పుడు ఓ అంగన్వాడి కార్యకర్త ఆది లక్ష్మమ్మతో అత్యంత సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పట్లో అంగన్వాడీ కార్యకర్త ద్వారానే తమ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వారి మధ్య సాహిత్యం ఇప్పటికీ కొనసాగుతుందనడానికి ఈనెల రెండో తేదీన జరిగిన నిధులు గోల్మాలే అందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది. జిల్లా ఈసీడిఎస్ పై సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సీరియస్ గా పరిగణస్తున్న సమయాల్లో కూడా నిధుల గోల్మాల్ చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. హిందూపురం ఐసిడిఎస్ సిడిపిఓ నుంచి ఎక్కడో ఉన్న ఒడిసి క్లస్టర్ పరిధిలోని ఎనగలూరు 1 సెంటర్లో పనిచేస్తున్న ఒక సామాన్య అంగన్వాడీ టీచర్ ఆది లక్ష్మమ్మ (కోడ్ 1207199) పర్సనల్ అకౌంట్ లోకి 2- 1- 2026 తేదీన రూ.55 వేలు నిధులు మళ్లించడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. ఒక సామాన్య కార్యకర్త అకౌంట్లోకి నిధులు జమ చేసే అధికారం ఎవరికి లేదని ఆ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అలా నిధులు జమ చేశారంటే అది అంతా గోల్మాల్ గోవిందమేనని ఆ శాఖ వర్గాలే పేర్కొనడం గమనార్హం.



**ఈ మేడం గతమంతా వివాదాస్పదమే..**

ఈ మేడం ఎక్కడ పని చేసిన నిధుల గోల్మాల్ చేస్తూ అవినీతికి పాల్పడడంలో కేరాఫ్ గా నిలిచే వారిని ఆ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేడమ్ కొన్నాళ్లపాటు సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ ఇన్చార్జి పీడీగా, ధర్మవరం, ఓడిసి తదితర క్లస్టర్ల పని చేసినట్లు తెలుస్తోంది. ఈ అధికారిని అవినీతి అక్రమాలపై త్వరలో మరిన్ని కథనాలు.

## ఎంపీ మిథున్ రెడ్డిచే వైఎస్ఆర్ టిఏ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ..




**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి, వైకాపా జిల్లా సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ చే శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ టిఏ యూనియన్ డైరీ,క్యాలండర్ లను ఆవిష్కరించడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జంషీద్, జిల్లా అధ్యక్షులు పి వి రమణారెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకురావడశీ జరిగిందన్నారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు కోసం పార్లమెంటులో ప్రయత్నించాలని, ఓపిఎస్ అమలు చేయలేని సమయంలో సిపిఎస్ స్థానంలో జిపిఎస్ లో కొన్ని మార్పులు చేస్తూ అమలుకు ప్రయత్నించాలని పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే విడుదలకు ప్రయత్నించాలని, ఉద్యోగులు ఎదురుచూస్తున్న పిఆర్సి నీ 30 % ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని ,ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి విద్యేతర కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, సింగిల్ టీచర్ల పాఠశాలలను ఇద్దరు టీచర్లు ఉండేలా చూడాలని, విద్యార్థులు తక్కువున్నారని పాఠశాలలు మూసివేసి పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో లేకుండా చేసే చర్యలను ప్రతిఘటించాలని, ఎస్జిటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించాలనే అంశాలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించాలని కోరారు.

### ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న గంగాధరప్ప కు

## గ్రామస్తుల ఘన సన్మానం...



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** సర్వజన మందిర్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ అవార్డు ప్రధాన మహోత్సవం విజయవాడలో హిందూపురం మండలం గొల్లాపురం కు చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి టి గంగాధరప్ప ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ తరపున మాదిగ ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేసిన టి గంగాధరప్ప కు ఈ అవార్డు రావడం పలువురు దళిత నాయకులు , ఎమ్మార్పీఎస్ నాయకులు కుల బాంధవులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హిందూపురం మండలం గొల్లాపురం గ్రామంలో ఆదివారం ఘనంగా పూల గజమాలతో దుశ్శాలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరాజ్, సి ఆర్ చంద్రశేఖర్, రంగనాథ్, శివ, ఆనంద్, చంద్ర రామంజప్ప, సి .ఆర్ చంద్రప్ప మంజు ,గంగాధర్ ,మనోహర్, నవీన్, మూర్తి ,గోపి ,మధు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి టీడీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**-వడ్డే ఓబన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి**

**పరిగి మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని పరిగి తెలుగుదేశం పార్టీ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి ప్రవీణ్ రెడ్డి ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# త్యాగస్ఫూర్తికి చిరస్మరణీయ ప్రతీక: వడ్డే ఓబన్న

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న దేశభక్తి భావితరాలకు చిరస్ఫూర్తి అని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు.



వడ్డే ఓపన్న 219 వ జయంతి వేడుకలు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్రరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి, దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వడ్డే ఓబన్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ప్రజాభ్యుదయం కోసం వడ్డే ఓబన్న చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శం అన్నారు. గ్రామ రక్షకుడిగా (తలారి) పనిచేసిన వడ్డే ఓబన్న, బ్రిటిష్ పాలనలో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేసిన అనంతరం రైతుల కష్టాలను గుర్తించి 1845లో ఉద్యమానికి నాయకత్వం వహించారన్నారు. సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటం సాగించారని గుర్తు చేశారు.

## వేమన జయంతి వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారుపల్లి వద్ద ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ జయంతి వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రజాకవి యోగివేమన మానవీయ విలువలను తన పద్యాల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన ఆధ్యాత్మిక, సంఘ సంస్కర్త, ప్రజాకవి వేమన జయంతోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి లో తన కార్యాలయంలో వేమన జయంతోత్సవాల లోగోను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారని, కదిరి తాలూకా కటారుపల్లి వేమన సమాధి వద్ద జరిగే ఈ ఉత్సవాలలో ప్రజల ఆలోచనా విధానంలో గొప్ప మార్పు తీసుకొస్తాయన్నారు. కదిరి చరిత్రలో గుర్తుండి పోయేలా పండుగలా ఉత్సవాలను నిర్వహించాలని, వేమన కుల, మతాలకు అతీతంగా మనుషుల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు పద్య ప్రక్రియను ఆయుధంగా ప్రయోగించారన్నారు. అతిరథమహారథులు విద్య, కళా, రాజకీయ, సామాజిక, సాహితీ రంగాల మేధావులు వేమన ఉత్సవాలకు హాజరవుతున్నారని, రాష్ట్రం నలుమూలల నుంచి అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు వేల సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓలు సునీతమ్మ, పద్మనాభరెడ్డి, మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, ఆలయ పీఠాధి పతి నంద వేమారెడ్డి, డీలర్ కేశవరెడ్డి , వేణుగోపాల్ రెడ్డి, బూత్ కన్వీనర్ నరసింహులు, దాసిరెడ్డి, హేమంత్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ...

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులు**

**బిజెపి నేత దగ్గుపాటి సౌభాగ్య నేతృత్వంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు.**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా , బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి . భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య ప్రత్యేక చొరవతో ఏర్పాటుచేసిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో మహిళలు, యువతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలుగింటి సంస్కృతి సాంప్రదాయాలు కొట్టొచ్చేలా కార్యక్రమాలు పండగ వాతావరణం లో నిర్వహించారు. పాల పొంగులు వెలిగించి, భోగి మంటలతో ఉత్సాహంగా గడిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి తమ ప్రతిభను కనిపరిచారు. ముఖ్యంగా బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో హాజరైన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం నూతన శోభనం సంతరించుకుంది . ముగ్గుల పోటీలలో మొదటి విజేతగా నిర్మల, ద్వితీయ విజేతగా శైలజ, తృతీయ విజేత, నాలుగో విజేతగా తన్విత, అయిదవ విజేత గా రమ్య, ఆరో విజేతగా పూర్ణిమ ఎంపికయ్యారు . ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు దగ్గుపాటి సౌభాగ్య శ్రీరామ్ దంపతులు బిజెపి మహిళా మోర్చా నాయకురాళ్ళతో కలిసి విలువైన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఔత్సాహిక మహిళలకు సైతం దగ్గుపాటి సౌభాగ్య దంపతులు బహుమతులు అందించి వారిని ప్రోత్సహించి, ఉత్సాహపరచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు రాయల్ చంద్రకళ, జిల్లా కార్యదర్శి కవితా శర్మ, పూజారి లక్ష్మీదేవి, ఆశ, వజ్రకరూరు మండల అధ్యక్షులు, కార్యదర్శి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యం

**నేడు కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ.. ఏపీఎమ్ అనసూయమ్మ**



**రామగిరి మేజర్ న్యూస్:** డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తీసుకొని కూటమి ప్రభుత్వం ఒక గొప్ప మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్వచ్ఛంద సంస్థతో చర్చించి మార్కెట్లో సుమారు 15,000 విలువచేసే కుట్టు మిషన్లను 50% సబ్సిడీతో కేవలం 6,550 కు మాత్రమే డ్వాక్రా మహిళలకు అందించే విధంగా ఈ పథకాన్ని అమలు చేయించారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామీణ మహిళలు ఇంటి నుంచి ఆదాయం పొందే అవకాశం కలుగుతుంది. ఈ మహత్తర కార్యక్రమాన్ని నేడు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు అధికారికంగా పంపిణీ చేయబడతాయి అని వెలుగు ఏపీఎం అనసూయమ్మ ఆదివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా మన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రయత్నం అని, ఈ పథకం ద్వారా రాప్తాడు నియోజకవర్గం లో మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయని మహిళలు స్వావలంబనతో ముందుకు సాగాలని ఉద్దేశం చేపట్టిన ఈ కార్యక్రమం రామగిరి మండలానికి గర్వకారణం అని ఆమె పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు అండగా నిలుస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు నిరంతరం కృషి చేస్తున్న మన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు రామగిరి మండలం ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇటువంటి మహత్తర కార్యక్రమంలో రామగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఏ పి ఎం అనసూయమ్మ తెలియజేశారు.

# రేనాటి వీరుడు వడ్డే ఓబన్నకు ఘన నివాళులు...

## వడ్డే ఓబన్న సేవలు అమోఘం.. వడ్డే నాగరాజు



రామగిరి మేజర్ న్యూస్: తెల్లదొరల అక్రమ పన్నులు వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధో దత్తుడు రేనాటి వీరుడు ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న కు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం వడ్డే ఓబన్న 219 జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారులు అంచనాలతో జయంతిని నిర్వహించడం ఎంతో అభినందనీయమని రామగిరి వడ్డెర్ల సంఘం నాయకుడు టిడిపి బూత్ కన్వీనర్ వడ్డే నాగరాజు తెలిపారు. ఆదివారం వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జరిగిన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర్ల సంఘం తరఫున ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రభుత్వానికి వడ్డే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# గోరంట్లలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు





గోరంట్ల, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు రేనాటి వీరుడు వడ్డెర జాతిముద్దుబిడ్డ బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన దీరుడు వడ్డే ఓబన్న 219వ జయంతిని పురస్కరించుకొని వడ్డెర కులస్తులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లుఅర్పించారు. జై వడ్డే ఓబన్న జై జై వడ్డే ఓబన్న అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న దేశానికి అందించిన సేవలను కొనియాడారు నేటి యువత వడ్డే ఓబన్నాను ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. అనంతరం వడ్డే ఓబన్న విగ్రహం ముందు న్ వడ్డెర కులస్తులు టిడిపి నాయకులు సమక్షంలో ఓబన్న జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు గౌనివారిపల్లి సహకార సంఘం అధ్యక్షులు శీనపల్లి రవి మోహన్, మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప స్టోరీ డీలర్ సోము శేఖర్, రమణ, కాటేపల్లి అశ్వర్థ తో పాటు పలువురు వడ్డే కులస్తులతో పాటు టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్ర శేఖర్,జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, బీసీ సెల్ గిరిధర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, వార్డు సభ్యులు అగిసం నాగరాజు, ఉమర్ ఖాన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలు.



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు ఆదేశాల మేరకు ధర్మవరం బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో 25వ వార్డు పార్థసారథి నగర్ -2 లో వున్న వడ్డే గోపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ అన్న ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి అది నారాయణ యాదవ్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న గొప్ప స్వాతంత్ర పోరాట సమరయోధుడు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అదే అధికారకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసిన బిజెపి నాయకులు, పట్టణ అధ్యక్షులు తమ్ముడు చంద్ర శేఖర్, జిల్లా కార్యవర్గ నాయకులు ఓబులేసు, డోలా రాజారెడ్డి, నగేష్, బండ్లపల్లి రాజా బిజెపి పదవుల్లో ఉన్న అందరికీ, బిజెపి సీనియర్ మహిళా నాయకురాలు మంజుల, గంగ, శారదమ్మ 25వ వార్డు ఇంచార్జి పార్థసారధి నగర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూసేకరణ వివరాలు తర్వగా ఇవ్వండి





**- వీలైనంత త్వరగా రైతులకు పరిహారం అందేలా చేస్తాం**

**- రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనుల్లో భూసేకరణ వివరాలు ప్రభుత్వానికి త్వరగా ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఇదే నెలలో పనులు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆమె రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో రామగిరి, కనగానపల్లి, ఆత్మకూరు మండలాల తహసీల్దార్లు, మండల నాయకులు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్ కు సాగునీరు అందించే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ త్రవ్వకం పనులలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ముఖ్యంగా ఆత్మకూరు, కనగానపల్లి మండలాల్లో భూసేకరణ పై ఇంకా సరైన నివేదికలు ఇవ్వలేదన్నారు. దీనిపై స్పష్టమైన వివరాలు ఇస్తే వీలైనంత త్వరగా రైతులకు పరిహారం అందుతుందన్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించే నాటికి ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నారు. కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ అధికారులు తమ పని వేగంగా చేసుకునే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇంకా స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రాజెక్టు కోసం ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురు చూస్తున్నారని.. త్వరలోనే దీనిని సాకరం చేసేలా అడుగులు పడబోతున్నాయని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

**రేనాటి వీరుడు వడ్డే ఓబన్నకు ఎమ్మెల్యే సునీత ఘన నివాళులు :**

బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదట ఎదురుతిరిగిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఓబన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ యోధుని చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటాల గురించి భావితరాల వారు తెలుసుకోవాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సేనాధిపతిగా ఉంటూ బ్రిటీష్ వారికి ఎదురు నిలబడ్డారన్నా రు. అంతటి యోధుని గురించి అందరికీ తెలియాలనే ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహిస్తోందన్నారు. వడ్డెర్లకు అత్యధి క ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని.. వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ఈప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# జాతి గర్వించదగ్గ మహనీయుడు వడ్డే ఓబన్న

## - ధర్మవరంలో ఘనంగా 219వ జయంతి వేడుకలు

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: తెల్ల దొరలకు సింహ స్వప్నంగా మారి వారికి వ్యతిరేకంగా హక్కుల కోసం పోరాడిన మహనీయుడు వడ్డే ఓబన్న అని వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ తెల్లదొరల అక్రమ పన్ను వసూళ్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి,ప్రజల హక్కుల కోసం ప్రాణాలను అర్పించిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు.బ్రిటిష్ పాలనకు ముందే ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన వీరుడిగా వడ్డే ఓబన్న చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.ఆయన చూపిన పోరాట మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, అన్యాయానికి ఎదురు నిలబడే ధైర్యాన్ని యువతలో నింపుతుందన్నారు. వడ్డే ఓబన్న చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, అలాగే ఆయన పేరుతో స్మారక కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జయంతి కార్యక్రమంలో వడ్డెర కుల బాంధవులు, ధర్మ వరం నియోజకవర్గ ప్రజా సంఘాల నాయ కులు, యువత, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల పల్లి రాజు దేరంగుల అంజి వల్లెపు అనిల్ వడ్డే శీన, మంజుల విరన్నల్ల ప్ప రోళ్ల వెంకటేష్ పల్లపు శంకర కుంచపు రవిదేరంగుల నారాయణ స్వామి మల్లెల నారాయణ స్వామి గోగుల లక్ష్మన్న ఆలకుంట్ల పవన్ కుమార్ మ గోగుల రవి, శ్రీను మల్లెల దివాకర్ కుంచపు చెంద్రాయుడు వడ్డే తిరపయ్య రేపన శ్రీరాములు కుంచపు సుధాకర్ కుంచపు సూరి తదితరులు పాల్గొన్నారు.



# వీరజవాన్ మురళి నాయక్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్** : భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన ఆపరేషన్ సిందూర్లో వీర మరణం పొందిన యుద్ధవీరుడు వీరజవాన్ మురళి నాయక్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంకు సమీపంలో కదిరి హిందూపూర్ వెళ్రోడ్డు పక్కన స్వర్గీయ మురళి నాయక్ తల్లీ తండ్రులు ఐన జ్యోతి బాయి శ్రీరామ్ నాయక్ కూటమి నాయకులు గిరిజన నాయకులు చేతులు మీదుగా భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ మురళి నాయక్ విగ్రహం గోరంట్లలో ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. మురళి నాయక్ దేశానికి అందించిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అతి చిన్న వయస్సులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ చరిత్రలో నిలిచిపోయడాని అయన తెగువ నేటి యువతకు ఆదర్శమన్నారు. వీరాజవాన్ మృతి సఅమరుడు ఐనప్పుడు మంత్రి సవితమ్మ భావితరాలకు గుర్తు ఉండే విధంగా జిల్లా కేంద్రంలో గోరంట్ల పట్టణం అలాగే ఆయన సొంత ఊరి వద్ద విగ్రహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా నేడు పట్టణం లో విగ్రహం ఏర్పాటు పూజా నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోము శేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్, సర్పంచ్ సరోజ నాగేనాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు చంద్ర, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, మండల కన్వీనర్ సంతోష్, మాజీ కార్యదర్శి వేణు గోపాల్, ఉమర్ ఖాన్, అజుముతుల్లా, మాజీ సర్పంచ్ రవి నాయక్, కురుమల జయరాం, అనుమోల ప్రకాష్, రామచంద్ర రెడ్డి, గంగాధర్ నాయక్, జగదీష్ నాయక్, బీలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప

**గోరంట్ల, మేజర్ న్యూస్** : తొలి తరం స్వాతంత్ర సమరయోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు గోరంట్ల మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. వడ్డే ఓబన్న విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో గోరంట్ల మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, గోరంట్ల పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, పూలేరు మాజీ ఎంపీటీసీ హంపయ్య, వార్డ్ మెంబర్ ఆగిశం నాగరాజు, మాజీ స్టోర్ డీలర్ రాంమోహన్, పసుపులేటి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమర, కర్ణ సోముశేఖర్, హనుమన్న, మాజీ వార్డ్ నెంబర్ నరసింహులు, గోరంట్ల గ్రామ వడ్డెరలు కులస్తులు, పాల్గొన్నారు.



# తొలితరం స్వతంత్ర యోధుడు వడ్డే ఓబన్న

- భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా అధికారికంగా వేడుకలు
- మనోహర్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** బ్రిటిషర్ల నిరంకుశత్వం, ప్రజావ్యతిరేక విధానాలకు, ధమనీతికి వ్యతిరేకంగా పోరాడిన తొలి తరం విప్లవ యోధుడు, స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిదాత వడ్డే ఓబన్న అని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానికపంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారికంగా స్వాతంత్ర్య యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ చరిత్ర పుటలో కనుమరుగైన తొలి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్నత్యాగాలు, ధైర్య,పరాక్రమాలు, త్యాగనిరతి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలపాలన్న ఆశయంతో కూటమి ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని వేడుకలను అధి కారకంగా చేపట్టిందన్నారు. వ్యాపారులుగా భారతదేశంలో ప్రవేశించిన బ్రిటీషర్లు కులమతాలను, ఐకమత్యాన్ని దెబ్బతీస్తూ పాలకులుగా మారి స్థానిక రాజ్యాలు, సామంతులను తమ గుప్పిట పట్టి స్థానిక ప్రజలపై నిరంకుశ ధోరణిలో, ప్రజావ్యతి రేక విధానాలకు పాల్పడుతూ, దేశ సంపదను కొల్లగొట్టారని, బ్రిటిషర్ల సామంత రాజు అయిన ఉయ్యాల వాడ నరసింహారెడ్డి పాలనలో ప్రజలకు సేవలందిస్తూ గుర్తింపు పొందుతుండగా ఓర్వలేని బ్రిటీషర్లు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి , వారి పాలనలోని ప్రాంతాలపై దౌర్జన్యాలకు, దురాగతాలకు పాల్పడుతూ, తమ నిరంకస విధానాలు, దోపిడీ విధానాలతో ప్రజలను వేధిస్తుండగా, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన సైనికధికారి నమ్మిన బంటు అయిన వడ్డే ఓబన్నతమ రాజుకు తోడుగా సైన్యాన్ని నడిపి పోరాటాలు చేసి అమరజీవి అయ్యారన్నారు. బ్రిటీషర్లకు వ్యతి రేకంగా నిర్వహించిన మొదటి స్వతంత్ర పోరాటమైన సిపాయిల తిరుగుబా టుకు మునుపే అత్యంత శక్తివంతమైన బ్రిటిష్ దొరలపై పోరు సాగించిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్నఅని తెలిపారు. వడ్డెర్ల స్వామి భక్తి, దేశభక్తికి ప్రతి రూపమని ఆయన చేసిన త్యాగాలు భావి పౌరులకు స్ఫూర్తి నిలవడానికి, వడ్డెర్ల సామాజిక వర్గ ప్రజల చిరకాల వాంఛ తీర్చడానికి, వారికి తగు గుర్తింపు ఇవ్వడానికి, స్వాతంత్ర సమరయోధులకు అందించే గౌరవ మర్యాదలు కల్పించ డానికి కూటమి ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణస్వామి, వీఆర్వో వీరయ్య, రెవిన్యూ సిబ్బంది, వడ్డెర్ల సంఘం మండల అధ్యక్షులు రామాంజి, మల్లెల నారాయణస్వామి, మనోహర్, ప్రభాకర్, సీనా, మల్లయ్య, బాలచంద్ర, రాజు, రమేష్, రంగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యానికి, సాహసానికి ప్రతీక వడ్డే ఓబన్న

ఓబన్నవిగ్రహానికి భూమి పూజ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె



**ఓబుల దేవరచెరువు, మేజర్ న్యూస్ :** రేనాటి వీరుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ధైర్యానికి సాహసానికి ప్రతీక అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో వడ్డే ఓబన్నజయంతి సందర్భంగా ఆదివారం ఓబన్నవిగ్రహ ఏర్పాటుకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భూమిపూజ చేశారు. ముందుగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వడ్డే ఓబన్నఆంగ్లేయులను గడగడలాడించిన పోరాటయోధుడు అని కొనియాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సైన్యాధ క్షుడిగా వడ్డే ఓబన్నఎంతో నమ్మకంగా విశ్వాసపాత్రుడిగా పనిచేశారనిపేర్కొన్నారు. వడ్డేఓబన్న జయంతిని కూటమిప్రభుత్వంలో అధికారికంగానిర్వహించేలా స్థానిక ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రత్యేకంగా కోరడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి ప్రత్యేక జీవోఇవ్వడం వల్లే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకుఎంఎల్ఏ పల్లె సింధూరరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్డే ఓబన్నఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ శెట్టివారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, వడ్డెర కమిటీ నాయకులు , కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి అమ్మకం స్వచ్ఛందమే.. సుబ్బారెడ్డి

భూమి అమ్ముకోవాడానికి అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులే కారణం

నా భూమి అమ్మాలని ఎవరు దౌర్జన్యం చేయలేదు..

ఆస్థి కోసం చంపడానికి సిద్ధమైన భార్య బంధువులు..



సుబ్బారెడ్డిపై దాడి చేసి గాయపరిచిన పైల్ ఫోటో



వాస్తవాలను విలేకరులకు తెలియజేస్తున్న సుబ్బారెడ్డి

**గుత్తి, మేజర్ న్యూస్ :** భర్త అనే గౌరవం అనే మాట పక్కన పెడితే ఆస్తికోసం కట్టుకున్న భర్తనే హతమార్చేందుకుకు సిద్ధమైన భార్య, పిల్లలు.. సమీప బంధువులు భార్య, పిల్లల నుండి కాపాడి నాకు ప్రాణాబిక్ష పెట్టిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరులు ఆ కుటుంబంతో పాటు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రతాప్, చికెన్ శీనాపై అసత్యపు ఆరోపణలు ప్రచారం చేయడం బాధాకరమని సుబ్బారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. గుత్తి మండలం నేమాతాబాద్ గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి తన భూమి విక్రయంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తాను భూమిని స్వచ్ఛందంగా అమ్ముకున్నానని, ఇందులో ఎలాంటి దౌర్జన్యం జరగలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తన భార్య అనసూయమ్మ తనను వదిలి పిల్లలను తీసుకుని వెళ్లిపోయిందని తెలిపారు. అప్పటి నుంచి తాను ఒంటరిగా జీవనం సాగిస్తున్నానని, ప్రస్తుతం అనారోగ్యంతో పాటు అప్పుల భారం ఎక్కువ కావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నానన్నారు. అప్పులు తీర్చుకోవడం, వైద్య చికిత్స కోసం తనకు చెందిన 10 ఎకరాల భూమిని తన ఇష్టపూర్వకంగా రూ.1 కోటి విలువకు చికెన్ శీనా ప్రతాప్‌కు విక్రయించినట్లు తెలిపారు. ఇందులో 60 శాతం మొత్తం ఇప్పటికే చెల్లించారని పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన తర్వాత చాలా కాలంగా తనను వదిలి వెళ్లిపోయిన భార్య, పిల్లలు ఆస్తి కోసం తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. వాహనంతో ఢీకొట్టి తీవ్రంగా గాయపరిచి వెళ్లిపోయారని, స్థానికులు గుర్తించి తనను ఆసుపత్రికి తరలించారని చెప్పారు. ఆసుపత్రిలో తన వాంగ్మూలం మేరకు భార్యతో పాటు ఆమె సోదరులపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం పెద్దమనుషుల సమక్షంలో జరిగిన చర్చల మేరకు భార్య, పిల్లలకు రూ.15 లక్షలు చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందని, అందులో రూ.10 లక్షలు ఇప్పటికే ఇచ్చినప్పటికీ, మిగిలిన మొత్తం ఇవ్వలేదని తప్పుడు ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# రీజినల్ కోఆర్డినేటర్ కలిసిన మండల కన్వీనర్ నిసార్

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** వైయస్సార్సీపి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డిని కన్వీనర్ నిసార్ ఆధ్వర్యంలో లేపాక్షి మండల వైసిపి నాయకులు కలుసుకోవడం జరిగింది , ఈ సందర్భంగా వారు ఆయనకు మొదట బొకే ఇచ్చి స్వాగతం పలికారు , మండల వ్యాప్తంగా గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలు, ఇతర కమిటీలు అన్ని పూర్తి చేశామని ఆయనకి తెలిపారు. అదేవిధంగా మండలంలోని వైకాపా పార్టీ గురించి ఆయనకు వివరించినట్లు సమాచారం. స్థానిక ఎన్నికల్లో వైకాపా విజయకేతనం ఎగరవేయాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేషాద్రి రెడ్డి, భాస్కర్ రెడ్డి, లేపాక్షి రామాంజినేయులు, మైనార్టీ సెల్ ఆన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమాడలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని అతిపెద్ద పంచాయతీ అయినా నల్లమాడలో స్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం నల్లమడ పంచాయతీ వాసులకు ప్రత్యేకంగా ఐదు ఎకరాల స్థలాన్నిస్మశానవాటిక ఏర్పాటు చేయాలని రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి మల్లెల గంగాధర్, మండల నాయకులు మగ్గం చంద్రలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషికి బ్రతికినంతకాలం ఎన్ని ఆస్తులు సంపాదించిన ఎంతధనం కూడబెట్టిన చివరకు ఆరు అడుగుల నేల గొయ్య పాతి పెట్టడానికి లేకపోవడం బాధాకరమన్నారు. నల్లమాడ పంచాయతీలో మృతి చెందిన వారిని పాతి పెట్టడం కోసం వంకలు, వాగులు, గుట్టల ప్రాంతాలలో పాతి పెట్టడం జరుగుతుందన్నారు. అందుకోసం జిల్లాఉన్నతాధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆరడుగుల చివరి నిమిషంలో చనిపోయిన ప్రతి ఒక్కరి కోసం స్థలాన్ని కేటాయించే విధంగా జిల్లా కలెక్టర్ కింద స్థాయి ఉన్నతా ధికారులకు ఆదేశాలు జారీ చేసి చర్యలు చేపట్టాలని వారు కోరారు. లేనిపక్షంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

# దొన్నికోటలో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ భారత్ కార్మికులకు దుస్తులు పంపిణీ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛసంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్మికులకు సంబంధించిన పంచాయతీ అధికారులు, సర్పంచ్ ఆధ్వర్యంలో వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేసి పూల మాలలు వేసి ఘనంగా సన్మానిం చారు. మండలంలోని దొన్నికోట పంచాయతీలోని స్వచ్ఛభారత్ కార్మికులకు గ్రామ సర్పంచ్ రాగినేని సరస్వతి, తెలుగుదేశం పార్టీ సింగల్ విండో డైరెక్టర్ వైసీ గంగులప్ప నాయుడు, పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులకు నూతన వస్త్రాలను అందజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ కార్మికుల వలన అనేక ప్రయోజనాల కలుగుతున్నాయని వివరించారు. వారి చేసే పనులు విలువ వెలకట్టలేనని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సహాయసకారాలతో పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు గంగులప్ప నాయుడు పేర్కొన్నారు. గ్రామాలలో అపరిశుభ్రత ఉన్నచోట్లను గుర్తించి అంటువ్యాధులు ప్రబలకుండా తమ ఆరోగ్యాలను సైతం పక్కనపెట్టి పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో నాగరాజు నాయుడు, సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి సహకారం అందిస్తాం. ఎంపీ పార్థసారథి



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండలశీలోని మరువపల్లి గ్రామస్తులు దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలనే ఉద్దేశంతో ఆదివారం అనంతపురంలో ఎంపీ పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి ఆకులేటి లక్ష్మీనారాయణ సమక్షంగా ఉండగా, గ్రామ అభివృద్ధి విషయాలపై కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మరువపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న అయ్యప్ప భజన మందిరంనకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు ఎంపీ పార్థసారథిని కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ పార్థసారథి నిర్మాణానికి ఎంపీ నిధుల ఆర్థిక సహాయం అందించేందుకు అంగీకరించినట్లు ఆకులేటి లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని దేవాలయ నిర్మాణానికి సహకారం అందించడం ఎంతో సంతోషకరమని ఎంపీ పార్థసారథి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు..

# వాస్మోల్ తాగి విద్యార్థిని మృతి

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మండెంవారిపల్లికి చెందిన బీఫార్మసీ చదువుతున్న విద్యార్థిని ఉషారాణి (21) శనివారం రాత్రి వాస్మోల్ తాగి మృతి చెందినట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు. తండ్రి శేఖర్ నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అవినీతిలో రాటు తేలుతున్నారు

**ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రింగ్ మాస్టర్ల దే హవ.....**

**మోసాలు చేయడంలో ఘనులు**

**తీవ్రమైన విమర్శలతో నిత్యం చర్చనీయాంశం అవుతున్న వ్యవహారం**




**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. గతంలో లక్షల అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రిన్సిపాల్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీ అంశమైన నేపథ్యంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్లు ల్యాబ్ టెక్నీషియన్లు తమ చేతికి అందిన కాడికి దోచుకుంటూ ఉద్యోగుల పాలిట శాపంగా మారారు. అంతేకాకుండా ప్రైవేటు కళాశాలల పరీక్షల నేపథ్యంలో వారు అత్యంత కీలకంగా వ్యవహరిస్తూ వారి నుంచి భారీ ముడుపులు తీసుకుంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.

● సీనియర్ అసిస్టెంట్లుగా వ్యవహరిస్తున్న ఇద్దరు ఉద్యోగులు ఏ విభాగానికి సంబంధించిన పరీక్షలు జరిగిన వారు అందులో తమ పేర్లను నమోదు చేసుకుంటూ వాటిలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకరు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి బదిలీ కాగా, మరొకరు కడప జిల్లాలో పూర్తిస్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రస్తుతం ప్రభుత్వం మెడికల్ కళాశాలలో అత్యంత చాకచక్యంగా తన వ్యవహారాలను చెక్కబెడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే వారు ప్రైవేటు కళాశాలలకు ఇక్కడ పరీక్షలు నిర్వహించే క్రమంలో వారి నుంచి తమ అభయ హస్తాన్ని అందించి భారీ ఎత్తున ముడుపులతో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.

● సదరు ఉద్యోగి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా విధులు నిర్వహిస్తున్న వారి జీతాలను బిల్లులు చేసేందుకు కూడా భారీ ఎత్తున ముడుపులు అందిస్తే తప్ప జీతాలు బిల్లులు చేయనని వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నట్టుగా విమర్శలు ఉన్నాయి. అదే విధంగా సదరు మహిళా ఉద్యోగి కీలకంగా వ్యవహరిస్తూ ఇక్కడ భారీ ఎత్తున అవినీతికి పాల్పడినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అటు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఇటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన పాలనాపరమైన ఉన్నతాధికారులు నోరు మెదపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో వారి భాగస్వామ్యంతో పాటుగా వారికి భారీ ఎత్తున ముడుపులు అందాయని అందుకోసమే వారు నోరు మెదపకుండా ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు వస్తున్న కనీసం వారు దానిపై ఎలాంటి నివేదికలను అందించకుండా వ్యవహారం బయటికి రాకుండా ముడుపులు తీసుకున ఎవరికి వారు గప్ చుప్ గా మారారని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో చక్రం తిప్పుతున్న సదరు ఉద్యోగుల వ్యవహారంపై త్వరలో మరిన్ని కథనాలను నేటి దినపత్రిక సూర్య లెక్కచేందుకు సిద్ధమవుతుంది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# కార్యకర్తలను తప్పుదావ పట్టిస్తే చర్యలు తప్పవు?

**ఎప్పటికీ కళ్యాణ్ దుర్గం ఇన్చార్జిగా తలారి రంగయ్య నే?**

**అపోహలు నమ్మొద్దు? అబద్ధ ప్రచారాలను ఖండిస్తున్నాం?**

**తలారి రంగయ్య నాయకత్వంలో ప్రతి ఒక్కరు పని చేయాలి...**

**రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో కళ్యాణ్ దుర్గం వైసిపి పటిష్టంగా ఉంది... అబ్జర్వర్ మహేందర్ రెడ్డి**



**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** ఇటీవల కార్యకర్తలను తప్పు దావ పట్టిస్తూ , వైసీపీ అధిష్టానం త్వరలో మమ్మల్ని ఇన్చార్జిగా ప్రకటిస్తుందని, సోషల్ మీడియా, వాట్సాప్ ల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్న కొంతమంది మాటలు నమ్మి కార్యకర్తలు మోసపోవద్దని కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి అబ్జర్వర్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అబ్జర్వర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ::: నియోజకవర్గ వైసిపి కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తులపై అధిష్టానం త్వరలోనే వేటు వేస్తుందని, ఎప్పటికీ కళ్యాణదుర్గం ఇన్చార్జిగా తలారి రంగయ్య నే ఉంటారని అబ్జర్వర్ మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. అపోహాలు సృష్టించి వైసీపీ క్యాడర్ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే అధిష్టానం అలాంటి వ్యక్తులపై వేటు పడుతుందని, అపద్ధ ప్రచారాలను ఖండిస్తున్నానని, మహేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. కళ్యాణదుర్గం ఇంచార్జ్ తలారి రంగయ్య నాయకత్వంలో ప్రతి కార్యకర్త, నాయకులు, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన నాయకులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయిలో కళ్యాణదుర్గం నియోజకవర్గం, ఇంచార్జ్ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి, పార్టీ బలోపేతానికి శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తున్నారని, అధిష్టానం దృష్టిలో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసిపి పార్టీ క్యాడర్ ను మూడవ స్థానంలో తీసుకొచ్చారని అబ్జర్వర్ మహేందర్ రెడ్డి సంతోషం వ్యక్తపరిచారు. రాబోయే రోజుల్లో అధిష్టాన నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రచారాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి లేదని, పార్టీ నియమ నిబంధనలను పాటించకుండా తప్పుడు ప్రచారాలు చేస్తూ, అపోహాలు సృష్టిస్తే అధిష్టాన దృష్టికి తీసుకువెళ్లి అలాంటి వ్యక్తులపై పార్టీ నుంచి బహిష్కరిస్తామని అబ్జర్వర్ మహేంద్ర రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, గోళ్ళ సూరి, సుధీర్, ఎమ్మెస్ హనుమంత రాయుడు, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, హనుమంత రాయుడు , ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, వైస్ ఎంపీపీ కాంతమ్మ, తాలూకా మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, దొడగట్ట నారాయణ, రామ్మోహన్, గణేష్, బిక్కి నాగలక్ష్మి హరి, దొడగట్ట మురళి, జానీ, మంజు, నీరు గంటి సురేష్, రిజ్వానా, షేక్షావలి, సీనా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.





# పదవ తరగతి విద్యార్థుల ఇళ్ల వద్ద రాత్రి ఉపాధ్యాయుల పర్యవేక్షణ

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలంలోని మరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల ఇండ్ల వద్దకు శనివారం రాత్రి వెళ్లి వారు పబ్లిక్ పరీక్షలకు చదువుతున్న తీరును పరిశీలించిన కూడేరు మండలం మరుట్ల హైస్కూల్లో చదువుతున్న కలగళ్ల మరుట్ల హెడ్మాస్టర్ ధనుంజయ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ధనుంజయ మరియు ఉపాధ్యాయులు నాగన్న, సిద్ధ ప్రసాద్, శ్రీహరి ప్రభాకర్ పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డిని కలిసిన లేపాక్షి వైకాపా నాయకులు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమ సమావేశానికి వచ్చిన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ ఎంపీ మిథున్ రెడ్డిని లేపాక్షి సీనియర్ నాయకులు నారాయణస్వామి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ ఆదినారాయణ ఇతర నాయకులు చిలమత్తూరు మండలం శెట్టిపల్లి వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు కాన్వాయ్ వద్దకు చేరుకొని స్వాగతం పలికారు , స్థానిక రాజకీయాలపై ఆయనకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండలం మాజీ కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పాఠ్యపుస్తకాల రూపకల్పనలో**

# లేపాక్షి మండల ఉపాధ్యాయుడు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** పాఠ్యపుస్తకాల రూపకల్పనలో లేపాక్షి మండల ఉపాధ్యాయుడు బాబుద్దీన్ ఖాన్ కు అవకాశం దక్కింది .ఈ విషయమై ఆయన ఎస్ఎస్సిఈఆర్టి లో ఉపాధ్యాయులతో కలిసి పాఠ్యపుస్తకాలను రూపొందించారు.నూతన జాతీయ విద్యా విధానం – 2020కి అనుగుణంగా వచ్చే విద్యా సంవత్సరంలో 1 నుంచి 8 వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో సమూల మార్పులు చేపట్టనున్నారు. ఈ కీలక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి ఆధ్వర్యంలో విజయవాడలో పలు దశల్లో వర్క్షాపులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. గత సంవత్సరం నవంబర్ 3 నుంచి 8 వరకు, నవంబర్ 9న, నవంబర్ 26 నుంచి 29 వరకు, డిసెంబర్ 8 నుంచి 12 వరకు, అలాగే 2026 జనవరి 5 నుంచి 10 వరకు ఈ వర్క్షాపులు జరిగాయి. ఈ శిక్షణా శిబిరాల్లో ప్రాథమిక తరగతుల "పరిసరాల విజ్ఞానం" పాఠ్యపుస్తక రచనకు లేపాక్షి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పులిమితికి చెందిన ఉపాధ్యాయులు పఠాన్ బాబాద్దీన్ ఖాన్ రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం విశేషం. తనదైన వినూత్న ఆలోచనలతో, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే శైలిలో పాఠ్యాంశాలను రూపొందించి ఎడిటర్లు, కోఆర్డినేటర్ల మన్ననలు పొందారు. ఇటీవల వర్క్షాప్ను విజయవంతంగా ముగించుకుని స్వస్థలానికి చేరుకున్న పఠాన్ బాబాద్దీన్ ఖాన్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.




## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన కనేకల్ వైసిపి నాయకులు

**కనేకల్, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంకు విచ్చేసిన రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ మరియు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని కనేకల్ లో మండలం వైసిపి ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉషారాణి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కలేకుర్తి జయరాం రెడ్డి, పాటిల్ చెన్నకేశవ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కనేకల్ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపదమైన ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ బలోపేతం కావడానికి తీసుకోవాలసిన విధివిధానాలను ఆయన కలసి చర్చించారు.

## రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ ను కలిసిన మెట్టు విశ్వనాథ్ రెడ్డి



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** సత్యసాయి, అనంతపురం జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంకు విచ్చేసిన రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ మరియు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అనంతపురం పార్లమెంట్ పరశిలకులు నరేష్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా రాయదుర్గం నియోజకవర్గం యువ నాయకుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్, కార్యదర్శి మెట్టు విశ్వనాథరెడ్డి ఆదివారం కలిశారు. గత వారం రోజుల క్రితం బొమ్మనహాల్ మండలంలో అప్రజాస్వామికంగా, జరిగినటువంటి ఎంపీపీ, ఎన్నిక గురించి, క్షుణ్ణంగా వివరించారు.

## కాంస్య పథకం సాధించిన
# గోర్కల్ శ్రీయాన్స్




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలోని మాంటేస్సరి పాఠశాలకు చెందిన గోర్కల్ శ్రీయాన్స్ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. 6వ తరగతి చదువుతున్న విద్యార్థి జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ చాటినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ నాగార్జున తెలిపారు. మహారాష్ట్ర లోని పుణే లో నిర్వహించిన 4వ రోలర్ అథ్లెటిక్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2026 లో అండర్ 12 వయస్సు విభాగంలో 800 మీటర్ల పోటీలో కాంస్య పతకం సాధించినట్లు తెలియజేశారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నట్లు, గట్టి పోటీ మధ్యలో శ్రీయాన్ష్ తన ప్రతిభతో మెరుగైన ప్రదర్శన కనబరిచినట్లు పేర్కొన్నారు. క్వాడ్ స్కేటర్ అయిన శ్రీయాన్ష్, తన కోచ్ బి. సుబంజన్ గారి శిక్షణలో ఈ విజయాన్ని అందుకున్నట్లు, శ్రీయాన్ష్ తండ్రి జి.రఘు కుమార్, తల్లి జి.సుధా రాణి తమ కుమారుడి విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు శ్రీయాన్ష్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఏపీటీఎఫ్ బలోపేతమే లక్ష్యంగా...
## ఎన్ పరమేశ్వరరావు కృషి

### ఘనంగా ఎన్ పరమేశ్వరరావు నాల్గవ వర్ధంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ బలోపేతమే లక్ష్యంగా దివంగత ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ పరమేశ్వరరావు సేవలందించారని, ఆయన కృషి అమోఘం, చిరస్మరణీయమని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బిసి ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. శ్రీనివాసులు, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బండారు నారాయణస్వామి, ఉరవకొండ మండల గౌరవ అధ్యక్షులు లోకేష్, ప్రధాన కార్యదర్శి భువనేశ్వర్ చౌదరి కొనియాడారు. స్థానిక ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఎన్. పరమేశ్వరరావు నాల్గవ వర్ధంతి వేడుకలను ఫెడరేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎన్ పరమేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎన్ పరమేశ్వరరావు 75 ఏళ్ల చరిత్రలో 56 ఏళ్ళు ఏపీటీఎఫ్ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర కార్యాలయ సహాయకులుగా చేరిన పరమేశ్వరరావు సేవలను గుర్తించిన ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించి గౌరవించిందని గుర్తు చేశారు. తాను తీసుకున్న




పదవులకు ఆయన పూర్తి న్యాయం చేకూర్చారని, సంఘానికి ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిర్భయంగా ఉండి సంఘాన్ని ఐక్యంగా నడిపించినట్లు తెలిపారు. ఎన్ పరమేశ్వరరావు తన జీవిత కాలమంతా ఏపీటీఎఫ్ శ్వాసగా, ధ్యాసగా భావించి సేవలందించారని కీర్తించారు. ఆయన ఆశయ సాధనలో మనమంతా నడవాలని, ఆయనను స్ఫూర్తిగా భావించి ఏపీటీఎఫ్ బలోపేతానికి మనందరం తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ వజ్రకరూర్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ ధనుంజయ, జిల్లా కౌన్సిలర్లు బి చంద్రశేఖర్, సాకే మునిస్వామి, ఏ. కృష్ణ, కె. రాముడు, సీనియర్ నాయకులు ఎం మహేశ్వరప్ప, ఎస్ సురేష్, ఎంకే నాగరాజు, ఆది రాజేష్,, ఎం సూర్య ప్రకాష్, వెంకటస్వామి, ఎం ఓబన్న, వాల్మీకి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత వ్యవస్థ నిర్మాణంపై శిక్షణకు హాజరైన మండల వైకాపా శ్రేణులు





**అమరాపురం మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో వై ఎస్ ఆర్ సి పి సంస్థాగత వ్యవస్థ నిర్మాణం రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై శిక్షణ ఏర్పాటు చేశారు. దీనికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ శరన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. ముఖ్య అతిథిగా ఉమ్మడి అనంతపురం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తోపాటు ముఖ్య నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానంతరం ఎంపీ మిథున్ రెడ్డికి పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి వాగేష్, జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడు కాంతరాజ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశ్వత్ నారాయణ, జెడ్పిటిసి బూత రాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో శ్రీ చౌడేశ్వరీ దేవి
# నవజ్యోతుల మహోత్సవం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని నేసేపేటలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీ దేవి నవజ్యోతుల మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు ఝామున 5 గంటలకు భక్తులు జ్యోతులను తలపై ఉంచుకుని చౌడేశ్వరీ ప్రాథమిక పాఠశాల నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, బళ్లారి రోడ్డు, ఓబుళాచారి రోడ్డు తదితర పురవీధుల గుండా భజన గీతాలు, భక్తిగీతాల ఆలాపనల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేస్తూ తిరిగి మధ్యాహ్నం 1 గంటకు దేవాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. తొగటవీర క్షత్రియ వంశస్థుల ఆధ్వర్యంలో రాత్రి వరకు దేవాలయం వీదుల్లో జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాలు, కర్నాటకలోని పలు ప్రాంతాల నుండి భక్తులు హాజరై తమ మొక్కులు తీర్చుకున్నారు.

## పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీలు

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, వాటి రికార్డింగ్ పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అలాగే స్టేషన్‌లో నమోదు అయిన వివిధ కేసుల వివరాలు, కేసుల పురోగతి, కేసు డైరీలు, రికార్డుల నిర్వహణ విధానాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును బాధ్యతగా విచారించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

స్టేషన్ పరిసరాల్లో భద్రతా చర్యలు మరింత పటిష్టంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీల సందర్భంగా సంబంధిత డీ ఎస్ పి



మహేష్, సీఐ జనార్దన్ ,ఇంచార్జ్ ఎస్ ఐ లింగన్న ,పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డెర ఓబన్న స్ఫూర్తిని కొనసాగిద్దాం



### ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న 219వ జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర సంగ్రామానికి ముందే బ్రిటీషర్ల దాష్టికాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని వడ్డెర్ల ప్రతినిధులు కొనియాడారు. పట్టణంలో గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డెర ఓబన్న 219వ జయంతి వేడుకలను వడ్డెర ప్రతినిధులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వడ్డెర ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర ప్రతినిధులు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర వేడుకగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన రేనాటి వీరుడు అని కీర్తించారు. 1857 సిపాయిల తిరుగుబాటు కన్నా ముందుగానే రైతుల కష్టం దోపిడీకి గురికాకూడదని, మన దేశ ప్రజలపై బ్రిటిష్ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంలో బీసీల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. వడ్డెర్లకు ఆదరణ పనిముట్లు అందించడానికి, వడ్డర్లకు మైనింగ్ నందు 15 శాతం రిజర్వేషన్ కల్పించడం వంటి ఎన్నో అంశాలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల ప్రతినిధులు వడ్డేలాలు స్వామి, శివ రుద్ర, వీరన్న, మోహన్, నాగరాజు, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ పోతులయ్య విగ్రహాలు అందజేత



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదిలి గ్రామం చిత్రావతి నది ఒడ్డున నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ దేవాలయానికి గంగమ్మ పోతులయ్య విగ్రహాలు అందజేయడం జరిగింది. పెనుకొండ వద్ద గల కొండంపల్లి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ లో ఉన్న ట్రస్ట్ మేనేజర్ సూర్య కుమార్ ఆదినారాయణ స్వామి గంగమ్మ దేవాలయం వద్దకు వచ్చి గ్రామస్తులను కలిసి ఇక్కడ దేవాలయం నిర్మాణం జరుగుతున్నందున దేవాలయానికి గంగమ్మ పోతులప్ప విగ్రహాలు అందజేస్తు గోపురం నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయం అలాగే మైక్ సెట్, ఉత్సవ విగ్రహం మా యొక్క ట్రస్ట్ ద్వారా ఇవ్వగలమని హామీ ఇవ్వడం జరిగింది. సూర్య నారాయణ ఆదినారాయణ స్వామి లను గ్రామస్తులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశాయ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఈడీగ రవి, ఈడిగ బాలయ్య, ఈడిగ కుమార్, ఉలవల సోమశేఖర్, సుగాలి సోమశేఖర్, గొల్ల శ్రీనివాసులు, ఉలవల గోపాల్, ఉలవల ఈశ్వర్, ఉలవల రంగయ్య, పార్థసారథి, ఉలవల ఆంజనేయులు, మొండెం నాగేంద్ర బాబావాలి, రమేష్ బాబు, రామన్నపల్లి గణేష్ మొదలగు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# షూటింగ్ బాల్ లో తృతీయ స్థానమును కైవసం చేసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా జట్టు

**- జిల్లా సెక్రెటరీ పూల ప్రసాద్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లోని బాపట్ల జిల్లాలో నిర్వహించిన 44వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ జూనియర్ విభాగంలో శ్రీ సత్య సాయి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించిందని షూటింగ్ బాల్ జిల్లా కార్యదర్శి పూల ప్రసాద్ తెలిపారు. అనంతరం అనంతపురం జిల్లా కార్యదర్శి కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి ఆట తీరుని ఘనపరిచి మొట్టమొదటిసారిగా మూడవ స్థానాన్ని కైవసం చేసుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జట్టుకు పీఈటీలు ఉమాదేవి ప్రసన్నలక్ష్మి అరవిందులు వ్యవహరించడం జరిగిందని తెలిపారు. తదుపరి షూటింగ్ బాల్ నిర్వాహకులు మూడవ స్థానం సాధించిన విద్యార్థినీలకు ట్రోఫీతో పాటు పత కాలను అందజేశారు. ఇందులో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన సంజయ్ నగర్ లోని బి ఎస్ ఆర్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉండడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పూల ప్రసాద్, లక్ష్మీనారాయణ, పిఈటిలు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.




# పిఎస్యు విద్యార్థి సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన వన్టౌన్ ఎస్ఐ ఉమాదేవి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నేటి యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని ధర్మవరం పట్టణం వన్ టౌన్ ఎస్సై ఏ, ఉమాదేవి తెలిపారు. అనంతరం పి.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ను ధర్మవరం పట్టణంలోని వన్ టౌన్ ఎస్సై ఏ, ఉమాదేవి చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా ఉండేందుకు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టి వారిని చైతన్యం చేయాలనీ అన్నారు. అనంతరం విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మొండి నందకిషోర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడుతూ పెడదారి పట్టే ప్రమాదం పెరుగుతోందని వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వారిని సరైన దారిలో నడిపించేందుకు పి.ఎస్.యు విద్యార్థి సంఘంగా కృషి చేస్తామని తెలిపారు. నాయకులు విద్యార్థులు చదువు పై దృష్టి సారించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.యు విద్యార్థి సంఘం నాయకులు హరి, గుణ వరుణ్, మోహిత్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ లోని కెనరా బ్యాంక్ పరిధిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఆకలిని తీర్చండి

**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండల ప్రజల విన్నపం ప్రజలు మండలం పరిధిలో బ్యాంకు తహసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం ఆధార్ కార్డ్ సెంటర్ కు శాఖలకు వివిధ పనులు మరియు విద్యార్థులకు కూడా నిమిత్తం వచ్చి పేదలు హొటల్ కు డబ్బులు లేక తినడానికి ఇబ్బందులు పడుతూ చాలా సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో స్థానిక ముఖ్య నాయకులు దీనిపై దృష్టి ఉంచి ఈ సమస్యను పై అధికారులకు దృష్టికి తీసుకుపోవాలని పేదల ఆకలి సమస్యను తీర్చాలని ఉద్దేశంతో మన మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో గుడిబండ స్థానిక నాయకులు మండల కార్యకర్తలు కోరిక మేరకు గుడిబండ లోని ప్రజలకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని గుడిబండ ప్రజలు విన్నమించుకున్నారు.

# నేరాలకు బ్రేక్ రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్!!

### జిల్లా వ్యాప్తంగా హెచ్చరికలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో రౌడీషీటర్లు, చెడు నడత కల్గిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించింది. జిల్లా ఎస్పీ,జగదీష్ ఆదేశాల మేరకు అన్ని సర్కిళ్లలో సి.ఐలు, ఎస్సైలు స్వయంగా ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రధాన ఉద్దేశ్యంగా రౌడీషీటర్లకు నేరాల నుంచి దూరంగా ఉండాలని, సత్ప్రవర్తనతో జీవించాలని పోలీసు అధికారులు స్పష్టంగా సూచించారు. చట్టాన్ని అతిక్రమించే ప్రయత్నాలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

అనంతపురం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు, మత్తుపదార్థాల వినియోగం లేదా రవాణాలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు. పోలీసు అధికారులు రౌడీషీటర్లకు స్పష్టమైన సూచనలు చేశారు. నేరాలకు



దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తుపదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలను విడనాడి మంచి జీవన మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వెంటనే కేసులు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంతో నేర ప్రవృత్తులపై నియంత్రణ సాధ్యమవుతుందని, ప్రజలకు మరింత భద్రత కల్పించడమే లక్ష్యమని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన వ్యక్తి వడ్డే ఓబన్న..

**టీడీపీ నాయకులు**



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** భారతదేశంలో బ్రిటీష్ పరిపాలన కాలంలో తెల్లదొరల వన్నులో వణుకు పుట్టించి అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి ఉయ్యాల నరసింహారెడ్డికి అండగా నిలబడిన రేనాటి వీరుడు వడ్డెర ముద్దు బిడ్డ వడ్డే ఓబన్న జయంతిని పురష్కరించుకొని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ప్రజావేదిక లో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, ధనుంజయ, శివన్న, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్ భర్త తలారి సోమశేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి శామీర్, మాజీ కౌన్సిలర్ వడ్డె తిమ్మరాజు, గొర్ల గోవిందరాజులు, వడ్డే సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య స్ఫూర్తి ప్రదాత

# వడ్డే ఓబన్న..



**రేనాటి వీరుడుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** వడ్డే ఓబన్న పోరాట పటిమ నిత్య స్ఫూర్తిదాయకమని.. ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో ఆదివారం నిర్వహించిన వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వడ్డర్ల కార్పొరేషన్ డైరెక్టర్లు వలిపి శ్రీనివాసులు, శ్రీదేవి తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఇతర డైరెక్టర్లతో కలిసి పత్తి చంద్రశేఖర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జరపాలని.. మన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారిక ఉత్తర్వులు ఇవ్వడం శుభ పరిణామం ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో వడ్డెర్ల తోపాటు బీసీ కులాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని పత్తి చంద్రశేఖర్ అన్నారు.

## స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆదివారం స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆదివారం నాడు వడ్డెర్ల సంఘం మండ ల అధ్యక్షుడు పిఆర్పి వెంకటరమణ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులురెడ్డి, తెలుగు యువ నాయకులు శ్యాం బాబు నాయుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులపై వడ్డే ఓబన్న ఎనలేని పోరాటం చేశారని. ఆయన త్యాగాలు నేటి యువతరానికి ఆదర్శం అని ఇలాంటి మహనీయుల సేవల ను యువత గుర్తించి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మంచి పనులు చేపట్టాలని మనం చేసే ప్రతి పని పది మందికి నచ్చాలని,అయితే ఈ కార్యక్రమానికి సంబంధిత ప్రభుత్వ అధికారులు హాజరు కాకపోవడం పట్ల సంఘ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వడ్డెర్ల సంఘం నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి యువ నాయకులు శ్యాంబాబు, మండల టిడిపి సీనియర్ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజులు,వడ్డెర సంఘం నాయకులు పిఆర్పి రమణ, గౌరవ అధ్యక్షులు వలిపి అమర్నాథ్, మాజీ అధ్యక్షులు కిష్టప్ప, మాజీ అధ్యక్షులు కాసుల శంకరప్ప, మాజీ సర్పంచ్ కాసుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి జయ రాములు, కార్యదర్శి టిడిపి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుపాల్ , కోశాధికారి ఇడగుట్ట రామప్ప, ప్రసాద్, రెడ్డప్ప, మాజీ ఎంపీపీ రామచంద్ర, చెల్ల వేణు, గంగులప్ప, రవి, శంకర, మస్తాన్, రామాంజి, కేశవ, , వెంకటరమణ, జయచంద్ర, వెంకటేష్, ఆదెప్ప,చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జ్యోతి హైస్కూల్ లో పూర్వ విద్యార్థుల సందడి: జ్ఞాపకాల పందిరిలో ఆత్మీయ సమ్మేళనం

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** పాత జ్ఞాపకాలు పలకరించాయి.. చిన్ననాటి స్నేహాలు చిగురించాయి.. దశాబ్ద కాలం దాటినా చెరగని ముద్ర వేసిన గురుశిష్యుల బంధం మరోసారి ఆత్మీయతకు వేదికైంది. మండల కేంద్రంలోని శ్రీ జ్యోతి హైస్కూల్లో 2007-2008 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత అట్టహాసంగా నిర్వహించారు.

### గురువుల గౌరవం – శిష్యుల మురిపం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ మిడతల లక్ష్మీనారాయణ హాజరయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు శంకరయ్య, ఆంజనేయులు, మల్లికార్జున, రవీంద్ర, ఫ్రాన్సిస్, మరియు హరిలను విద్యార్థులు ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రయోజకులుగా చూడటం గర్వకారణం: కరస్పాండెంట్ కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. "చదువుకున్న పాఠశాలను, నేర్పిన గురువులను మర్చిపోకుండా ఈ విధంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయం. నాడు చిన్న పిల్లలుగా ఈ పాఠశాలలో అడుగుపెట్టిన విద్యార్థులు, నేడు వివిధ రంగాలలో స్థిరపడి ప్రయోజకులుగా మా ముందు నిలబడటం మాకెంతో గర్వకారణం" అని



కొనియాడారు.

**ముగింపు విశేషాలు:** దాదాపు 15 ఏళ్ల తర్వాత స్నేహితులందరూ ఒకే చోట చేరడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఒకరి క్షేమ సమాచారాలను మరొకరు అడిగి తెలుసుకుంటూ, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు, కలయికలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

## కార్పొరేట్ సంస్థలకే నా రీ సర్వే సిపిఎం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** రెవెన్యూ అధికారులు కార్పొరేట్ సంస్థలకు రైతుల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించడానికి అధికారులు చొరవ చూపుతున్నారని మండల సిపిఎం నాయకులు ఎం. గంగిరెడ్డి, నాగరాజు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడుతూ తాతల కాలం నుండి సాగు చేసుకుంటూ జీవనం జీవనోపాధి పొందుతున్న రైతులకు పట్టాలు మంజూరు చేయడంలో రెవెన్యూ అధికారులు చొరవ చూపరని, అదే కార్పొరేట్ సంస్థలకు భూములు అప్పజెప్పడంలో అంతర్యామి ఏమిటి ప్రశ్నించారు. ఇప్పటి కైనా రీ సర్వే పేరుతో రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. సోలార్ హద్దుకు భూములు స్వాధీనం చేయుటకు మండల పరిధిలోని మర్రికొమ్మదిన్నె, వెలిచలముల, గోకనపల్లి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సర్వే



చేపడుతున్నారు. భూములు సోలార్ వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పితే భవిష్యత్తు తరాలకు తిండి గింజలు దొరకని పరిస్థితి నెలకొంటుందని వారు పేర్కొన్నారు. సాగు రైతులకు చేయూత నందించాలని ప్రభుత్వం సాగు భూములను లాక్కోవడం బాధాకర విషయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగు రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాల కైనా సిద్ధమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మదనపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సివై మెగా గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఆదివారం భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు



రాంప్రసాద్ రెడ్డి దంపతులు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ ఇంటిరుచులను గుర్తు చేసే స్వచ్ఛమైన, నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరల్లో అందించడమే లక్ష్యమని తెలిపారు. రెస్టారెంట్లో నెల్లూరు చేపల పులుసు, హైదరాబాదీ దమ్ బిర్యానీ, రాగి ముద్ద, నాటుకోడి పులుసు, వెజ్, నాన్ వెజ్ ప్రత్యేక వంటకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణం తో పాటు హోమ్ డెలివరీ సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానికులు పాల్గొని యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం, బస్టాండ్ కూడలిలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజాపరిషత్



కార్యాలయంలో ఎంపీడీవో పార్థసారథి మాట్లాడుతూ చిన్న వయసులో చిన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా పేరుపొందిన ఘనత ఈయనకే దక్కిందన్నారు. ఒక సంవత్సరం పాటు బ్రిటిష్ వారిపై పోరాడి చిన్న వయసులో వీరమరణం పొందాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, ఉపాధి సిబ్బంది మండల కేంద్రంలోని వడ్డెర ఓబన్న కుల సంఘ పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీనివాసులు, నారాయణ వెంకటరమణ, రెడ్డప్ప, లక్ష్మీనారాయణ, మురళి, నారాయణ, శ్రీరాములు, రెడ్డివారిపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికిన తండావాసులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం మారెమ్మ జాతర ఈనెల 13వ తేదీ మంగళవారం మండలంలోని నేలవంక తండాలో అత్యంత



వైభవోపేతంగా నిర్వహించుచున్నామని, ఈ వేడుకల్లో పాల్గొనాలని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పాల్గొనాలని గ్రామస్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం పుట్టపర్తికి వెళ్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని ఆహ్వానించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా మారెమ్మ జాతరలో సుమారు 70 వేల నుంచి లక్ష లోపు జనం హాజరవుతారని అందుకోసం ప్రభుత్వం తరఫున పారిశుద్ధ్య పనులు నిరంతరం విద్యుత్, వైద్య శిబిరాలు, పోలీస్ రక్షణ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి విన్నవించినట్టు తెలిపారు. మారెమ్మ జాతర సందర్భంగా గ్రామంలో ఆర్కెస్ట్రా ఇతర నాటకాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆహ్వానించిన వారిలో గోపాల్ నాయక్, రవీంద్ర నాయక్, చంద్ర నాయక్, రాంబోజీనాయక్, అశ్విని భాయి తదితర గ్రామస్తులు ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు.

**మడకశిర, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ సంస్థాగత వ్యవస్థ నిర్మాణం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన



కార్యక్రమాలపై ఆదివారం పుట్టపర్తిలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఉమ్మడి అనంతపురం జిలా రీజినల్ కో ఆర్డినేటర్, రాజంపేట ఎంపీ శ్రీ మిథున్ రెడ్డి ని, సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ను అదే విధంగా వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, పెద్దారెడ్డిని, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డిని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

# సూపర్ స్పెషాలిటీ లో చెత్త తరలించే యంత్రాలు

## రోగులను తరలించేందుకు తీవ్రవస్థలు





**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చెత్తను తరలించేందుకు నూతన యంత్రాలను నూతన కాంట్రాక్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర వద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన వ్యవస్థ కొనసాగుతున్న అధికారులు కళ్ళు మూసుకుని వ్యవహరిస్తున్న తరుణం తీవ్ర దుమారం రేపుతోంది.. రాష్ట్ర ప్రభుత్వ మాత్రం రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రజలభాలు పలుకుతూ కాలాన్ని గడిపేస్తున్నారు తప్ప రోగులకు అందించాల్సిన వైద్య సేవలలో జరుగుతున్న అలసత్వంపై ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఆసుపత్రిలో లోగులను తరలించేందుకు కనీసం వీల్ చైర్లు కూడా లేని దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్న ఇక్కడి అధికారులకు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు కనిపించడం లేదు.

### పర్యవేక్షించని అధికారులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్కు కాసులు కురిపిస్తోంది. కనీసం చెత్తను తరలించే క్రమంలో భాగంగా ఎప్పటికప్పుడు యంత్రాలను వినియోగించాల్సిన అవసరం ఉన్న ఇక్కడి అధికారులు మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రధానంగా చెత్తను తరలించేందుకు వీల్ చైర్లు రోగులను తరలించే యంత్రాలను వినియోగిస్తున్న నేపథ్యంలో రోగులు తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సమయాలలో వారిని చేతులపై ఎత్తుకొని వెళ్లే పరిస్థితి కనిపిస్తుంది. సదరు కాంట్రాక్టర్ ఏమి చేసినా పట్టించుకునే సౌలభ్యాన్ని అందించారు. దీంతో అతను ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతోంది. ప్రభుత్వం మాత్రం తాము మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని ప్రజల పలు పలుకుతూ కాలాన్ని గడిపేస్తున్నారు.

# క్రీడల ద్వారా మనిషిలో మానసిక ఉల్లాసం



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** క్రీడల వల్ల క్రీడాకారుల్లో మానసిక ఉల్లాసం పెంపొందడమే కాకుండా ఉద్యోగ నియామకాల్లో కూడా ప్రత్యేక సదుపాయాలు ఉంటాయనీ ఏపీ సీడ్స్, దూదేకుల రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు కమతం కాటమయ్య, రాళ్లపల్లి షరీఫ్ లు పేర్కొన్నారు. ధర్మవరం కాలేజ్ గ్రౌండ్స్ నందు సంక్రాంతి సంబరాల నేపథ్యంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో ఆదివారం గ్రామీణ సాంప్రదాయ క్రీడలైన తొక్కుడుబిళ్ళ,కర్రసాము,తాడాట,లగోరి, గాలిపటాలు మొదలైన ఆటలని ప్రారంభించి ప్రోత్సాహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలద్వారానే పిల్లల మెదడు చురుకుధనంతో క్రీడాకారుల్లో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. తద్వారా చదువులో కూడా ముందంజలో ఉంటారని, ఎప్పుడైతే క్రీడల ద్వారా మానసికోల్లాసాన్ని పొందుతామో అప్పుడే దేన్నైనా ఎదుర్కొనేటటువంటి మానసిక స్థైర్యం కూడా మెరుగుపడుతుంది కాబట్టే నేటి ప్రభుత్వం సంక్రాంతి ఉత్సవాలని అధికారికంగా నిర్వహిస్తోందని కావున ప్రతి విద్యార్థి చరవాణిని అవసరమున్న మేరకే వాడుకుంటూ క్రీడలకు ప్రాధాన్యమిస్తూ తద్వారా విద్యలో కూడా మెరుగ్గా రాణించాలని వారి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఐటీడీపీ రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన

# పోరాట యోధుడు వడ్డే ఓబన్న



– అనంతపురం జిల్లా కేంద్రంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు.

– హాజరైన మంత్రి సవితమ్మ, జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీలు బి కే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుబాటి వెంకట ప్రసాద్

**మడకశిర, మేజర్ న్యూస్:.** బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించి వారిని తరిమికొట్టిన గొప్ప పోరాట యోధుడు వడ్డే ఓబన్న అని శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు.. అనంతపురం పట్టణంలోని లలిత కళాపరిషత్ లో వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలను ఆదివారం వడ్డెర కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీలు బి.కె పార్థసారథి అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుపాటి వెంకట ప్రసాద్, అనంతపురం జిల్లా తెదేపా అధ్యక్షులు పూల నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుమాట్లాడుతూ,..భరతమాతను బ్రిటీషు వారి బానిస సంకెళ్ల నుండి విడిపించేందుకు తిరుగులేని పోరాటం చేసిన గొప్ప పోరాట వీరుడు వడ్డే ఓబన్న అని,ఓబన్న తెలుగుజాతికి నిత్య స్ఫూర్తిగా నిలిచే వ్యక్తిగా ఆయన పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువమంత్రి నారా లోకేష్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర్ల సంక్షేమానికి పెద్దపీట వేసి, వారికి అవసరమైన నిధులు సమకూర్చుతున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. వైసీపీ దుర్మార్గపు పాలనలో వడ్డెర్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వడ్డెర్ల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.. వడ్డెర కులస్తులందరూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి తోడుగా ఉండాలని, కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, దగ్గుబాటి వెంకటప్రసాద్, అనంతపురంజిల్లా టీడీపీ అధ్యక్షులు పూల నాగరాజు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ తదితరులు, వడ్డెర కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

# ఘనంగా నిర్వహణ

**తాడిమర్రి మేజర్ న్యూస్ :**-మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం తాసిల్దార్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రేనాటి వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరుల్లో వడ్డే ఓబన్న ఒకరని గుర్తుచేశారు. ముఖ్యంగా శిస్తు వసూలు వ్యవస్థకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాలు, రైతులు–కూలీల హక్కుల కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో ముందుగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, టెంకాయ కొట్టి జయంతిని ఉత్సవాత్మకంగా జరిపారు. అనంతరం ఆయన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ పాల్గొన్నవారు నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు. రేనాటి పాలేగారు సైన్యాధిపతిగా వడ్డే ఓబన్న చేసిన రక్షణ సేవలు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆయన వీరత్వానికి నిదర్శనమని, ఇలాంటి కార్యక్రమాలు ఆయన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.





## పరిగి మండలంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**పరిగి మేజర్ న్యూస్ :** జనవరి 11 ఆదివారం మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా జయంతి నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 నుంచి ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుతోంది. 1807, జనవరి 11న నంద్యాల జిల్లా సంజమాల గ్రామంలో జన్మించిన ఓబన్న, బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేశారు. 1846లో రాయలసీమలో శాశ్వత శిస్తు వ్యవస్థకు వ్యతిరేకంగా వడ్డెర, బోయ, చెంచులతో సైన్యాన్ని నడిపి మెరుపు దాడులు చేశారు. కోవెలకుంట్ల ట్రెజరీ దాడి వంటి వాటితో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దెబ్బతీశారు. 39 ఏళ్ల వయసులో బీకర యుద్ధంలో వీరమరణం పొందారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించారు. వడ్డే శ్రీకాంత్, చంద్ర, శ్రీనివాస్, రాజు, తిప్పేస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ రొప్పంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు..



**మడకశిర రూరల్ న్యూస్:** మొదటి తరం వీరుడు స్వతంత్ర సమరయోధుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న219వ జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఏఆర్ రొప్పం గ్రామం నందు వడ్డెర కులస్తులు అందరూ కలసి కట్టుగా గ్రామంలోని వడ్డే ఓబన్న విగ్రహం వద్దకు చేరుకుని పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ జయంతి కార్యక్రమాలకు ఏఆర్ రొప్పం వడ్డెర సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీనారాయణ కస్టర్ ఇంచార్జ్ కోట్ల రంగెగౌడ పట్టణ అధ్యక్షులు నాగరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డే రఘురాం యూనిట్ ఇంచార్జ్ వి రామచంద్రుడు నరసింహారాజు కోర్ట్ నాగరాజు బూత్ ఇంచార్జ్ పీజీ దానకర్ణ విద్యా కమిటీ చైర్మన్ రవి పత్తికుంట శశి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు తదనంతరం కార్యక్రమానికి విచ్చేసిన పలువురికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గాలి జనార్దన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కాపు



**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్.. :** కర్ణాటక రాష్ట్రంలోనే గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం మండలం నాయకులు జనార్ధన్ రెడ్డికి పూలమాలతో సెలవా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జాజరకల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రాళ్ల తిమ్మారెడ్డి వెంకటేష్ రెడ్డి మైనారిటీ నాయకుడు కాసిం పీరా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## గాలి జనార్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి తన అనుచరులతో కలిసి బళ్లారిలో ఉన్న కర్నాటక మాజీ మంత్రి, ప్రస్తుత గంగావతి ఎమ్మెల్యే, ఓఎంసీ గనుల మైనింగ్ నిర్వాహకుడిగా ఖ్యాతి గడించిన గాలి జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాలి జనార్ధన రెడ్డిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వెంట డి.హీరేహాళ్ మాజీ మండల కన్వీనర్ వన్నూరు స్వామి, రాయదుర్గం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ భోజరాజు నాయక్, రాయదుర్గం మున్సిపల్ వైస్ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్, జాజరకల్లు, ఓబుళాపురం సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున, భాజపా నాయకులు రాళ్ల తిమ్మారెడ్డి, కల్యం సురేష్, చదం గొల్లలదొడ్డి తిప్పేస్వామి, సురేష్ యాదవ్, ఖాశీం పీరా తదితరులు ఉన్నారు.

# చీకట్లో ఆసుపత్రి

## నిత్యం దొంగతనాలు జరుగుతున్న తేరుకొని యంత్రాంగం

## చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో వెలగని లైట్ల నేపథ్యంలో చీకటిలో ఆసుపత్రి మారిపోయింది. దీంతో ఆసుపత్రిలో చీకట్లు అలుముకున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం దొంగతనాలు జరుగుతున్న ద్విచక్ర వాహనాల చోరీ పెద్ద ఎత్తున సాగుతున్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్న తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని కాలిన రోగుల చికిత్స విభాగం వద్ద కనీసం ఒక్క లైటు కూడా వెలగకపోవడంతో అక్కడికి వెళ్లాలంటేనే రోగులు భయం గా గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాల్సిన సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీలు అధికమవుతున్న ఏమాత్రం వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. వీటిలో భాగంగా ఇటీవల ఒకేరోజు మూడు సెల్ ఫోన్ లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వీటితోపాటు ఆసుపత్రి సిబ్బందికి సంబంధించిన రెండు ద్విచక్ర వాహనాలు కూడా మాయమయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిత్యం



దొంగతనాలకు నిలయంగా మారిన వీరిలో మాత్రం ఏ మాత్రం చలనం కనిపించడం లేదు. కేవలం తమ నిర్లక్ష్యపు వ్యవహారంతో ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న అనేక అసాంఘిక కార్యకలాపాలపై వారు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు చేయి దాటిపోయిందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం చోరీలు జరుగుతున్న దొంగతనాలకు నిలయంగా మారిన అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నా అధికారులు మాత్రం ఏ మాత్రం వాటిపై చర్యలు చేపట్టక పోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఇందులో భాగంగా అనేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని విమర్శలుస్తున్నారు. వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా అధ్వాన్నంగా మారింది. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చిలమత్తూరులో హిందూ సమ్మేళనం



**చిలమత్తూరు మేజర్ న్యూస్:-** ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని చిలమత్తూరు బస్టాండ్ దగ్గర హిందూ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించుకుని ర్యాలీగా భజన చేసుకుంటూ సమావేశం స్థానానికి చేరుకొని సుప్రియ బాలాజీ నాట్యమండలి వారిచే భరతనాట్యము, వందేమాతరం,మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రధాన వ్యక్తిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ శ్రీ లక్ష్మణ్ జి మాట్లాడుతూ హిందువులంతా సంఘటితమై హిందుత్వాన్ని ఊపిరిగా ఆచరించడం ద్వారా హిందూ దేశం పరమ వైభవ స్థితిని మరలా పొందుతుందని ఉద్ఘాటించారు అయోధ్యలో రామ మందిరము నిర్మించడం హిందూ చైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. యువత సరైన మార్గంలో నడవడం ద్వారానే ఈ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది, ప్రతి హిందువు కనీసం ముగ్గురు లేదా నలుగురు సంతానాన్ని కలిగి ఉండాలని చెప్పారు,ప్రతి తల్లి తన సంతానాన్ని గమనిస్తూ పెంచాలి,పిల్లల పెంపకంలో ప్రధాన పాత్ర తల్లి దే అని ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో దాదాపుగా 1000 మంది హిందువులు కుటుంబ సభ్యులతో కలిపి పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో చిలమత్తూరు హిందూ కుటుంబాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సువార్త నిమిత్తమై వెళ్తున్న క్రైస్తవులపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## సీ అండ్ ఐ జి మిషన్ చర్చ్ సెక్రటరీ తలారి పాల్...

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్.** హిందూపురం పట్టణంలో సీ అండ్ ఐ జి మిషన్ చర్చి 148/78 సంఘ సభ్యులు , డిక్కన్ బోర్డు సభ్యుల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ సెక్రటరీ తలారి పాల్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కూడేరు మండలములో సువార్త నిమిత్తమై వెళ్తున్న క్రైస్తవులపై సుమారు 30 మంది మతోన్మాదులు దాడి చేసి గాయపరిచి, సువార్త వాహనమును ధ్వంసం చేసి, బైబిల్ లను చించివేసి, దుర్భాషలాడుతూ భయ భ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. ఈ హేయమైన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మన దేశంలో కూడా ఇలాగే చాలా ప్రాంతాలలో నిత్యము క్రైస్తవులపై మరియు పాస్టర్లపై భౌతిక దాడులు చేస్తూ, చర్చిలను కూలగొడుతూ అశాంతి కి గురి చేస్తున్న మతోన్మాదులకు ఆ దేవుడు మారు మనస్సు కలుగ చేయాలని జరుగుచున్న అన్యాయాలకు వ్యతిరేకంగా మన హక్కుల కోసం మరియు మన సహనం సకల జనులకు తెలియ పరుస్తూ, సమాజం లో శాంతిని కోరుతూ




'శాంతియుత ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ టి ఏం భాస్కర్, జాయింట్ సెక్రెటరీ ఎంహెచ్ అనిల్ కుమార్, ట్రెజరర్ త్యాగరాజు , జాయింట్ ట్రెజరర్ భాస్కర్, విల్సన్ , మింటు జూలియట్, మరియు సంగటికన్ బోర్డు కమిటీ సభ్యులు సంఘ కాపరి సంఘ స్త్రీల సమాజం, సండే స్కూల్ ,గాస్పెల్ బృందం, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కార్యదర్శి, గోవర్ధన్ రెడ్డి, పంచాయితీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి, నాగభూషన్ రెడ్డి, నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా, మండల, గ్రామ, వార్డు, స్థాయి కమిటీల సమావేశంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రం పుట్టపర్తికి విచ్చేసిన వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్, ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్చార్జి మిథున్ రెడ్డిని ఆదివారం వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డికి వారు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా విస్తృత స్థాయి సమావేశం

**మడకశిర,,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా వైయస్సార్సీపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయి కమిటీలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్చార్జ్, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,చల్ల మధుసూదన్ రెడ్డి, సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, కోఆర్డినేటర్లు, రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ అధ్యక్షులు వైసీ గోవర్ధన్ రెడ్డి., రాష్ట్ర ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు, పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్



అధ్యక్షులు నరసింహమూర్తి,,.జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టిడి పల్లి రంగనాథ్, మడకశిర నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ,. అమరాపురం మండల కన్వీనర్ రామిరెడ్డి., త్రిలోక్. ఎంపీటీసీ జయరాం,. పట్టణ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రెడ్డి మొబైల్స్ బాలరెడ్డి., మండల కార్యదర్శి నరేష్ రెడ్డి లక్ష్మీనారాయణ. రఘునందన్, తిపేస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌ను కలిసిన జిల్లా ఈడి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున ను ఆదివారం నగరంలో బీసీ కార్పొరేషన్ ఈడి జి.రామసుబ్బారెడ్డి , జిల్లా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎండి మల్లికార్జున జిల్లా ఈడీతో కార్పొరేషన్ రుణాలకు సంబంధించి పెండింగ్ బకాయిలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు ఆదివారం నగరంలోని స్థానిక ఎస్.ఆర్. ప్రైమ్ స్కూల్లో ఘనంగా జరిగినట్టు కమిటీ నిర్వాహకులు టివి రెడ్డి తెలిపారు. వేడుకలలో హెూదాతో నిమిత్తం లేకుండా విశ్రాంత ఉన్నత అధికారులతో పాటు సాధారణ ఉద్యోగుల వరకు ఒకే కుటుంబంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉన్నతాధికారి కేవీ రమణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విశ్రాంత ఉన్నత అధికారులు కేఎస్ నాగరాజారావు , బి సీతారాం ఆర్టీసీలో అత్యంత సర్వీసు పూర్తి చేసిన విశ్రాంత సీనియర్ ఉద్యోగులు యం.జె.ఎస్ రాజు, బీ సీతారాం పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ 1967 నుండి ఆర్టీసీలో పనిచేసి విశ్రాంత ఉద్యోగులుగా ఆరోగ్యంగా జీవించి వేడుకలలో పాల్గొనడం అభినందనేయమని అన్నారు. పాతతరం ఎన్నో అనుభవాలతో ఆర్టీసీని దినదినాభివృద్ధిని చేసిందని ఆనాటి జ్ఞాపకాలు మరువలేమనీ ,300 మంది ఉద్యోగులు ఒకే కుటుంబంగా ఇక్కడ కలసి ఆత్మీయ వేడుకలు జరుపుకోవడం ప్రతి ఒక్కరి జీవితాలను నెమరు వేసుకుంటూ, ఆనంద భాష్పాలతో ఆలింగణం చేసుకునే దృశ్యాలు కంటతడి పెట్టించాయని అన్నారు . ఈ సందర్భంగా సీనియర్ ఉద్యోగులు ఎం జె ఎస్ రాజు బి సీతారాం కి కమిటీ ఘనంగా సత్కరించారు. కమిటీ నిర్వాహకులు కే.ఎస్.సుదీర్, కే .అల్తాఫ్ ,ఏ నరేంద్రరెడ్డి ,బి. విజయ్ కుమార్ ,బి బాలచందర్ ,జి.ఎస్.శంకర్ రెడ్డి ,పి.బాలయ్య ,టిఎన్ రసూల్ ,సి.బి. ప్రసాద్ ,ఎన్. ఆనంద్ ,పాండురంగాచారితోపాటు రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొన్న వారందరికీ ఆత్మీయ సమ్మేళనం కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# కేజీబీవీ విద్యాలయంలో పగటి వాచ్ ఉమెన్ దరఖాస్తులకు ఆహ్వానం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనే ఉన్న కేజీబీవీ విద్యాలయంలో టైప్ త్రీ పోస్ట్ అయిన పగలు వాచ్ ఉమెన్ ఒకటి ఖాళీగా ఉన్నట్లు మండల విద్యాధికారి-2 సన్వార్ భాష ఒక ప్రకటనలో తెలిపారు... అర్హత కలిగిన మహిళలు పదో తరగతి పాస్ అయి ఉండాలి, స్థానికులై ఉండాలి, పదవ తరగతి సర్టిఫికెట్ 23/1/2026 తేదీలోపు ఎంఈఓ కార్యాలయం హీరేహాళ్ నందు తమ సర్టిఫికెట్లు ఇవ్వచ్చునని మండల విద్యాధికారి -1 2, వేణుగోపాల్, సన్వర భాష ఒక ప్రకటనలోతెలిపారు..

### బిజెపి కార్యాలయంలో ఘనంగా

# వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని బిజెపి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతిని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యల్ నాగేంద్ర అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్ లు హాజరై వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జనవరి11న రేనాటి ప్రాంతం లో జన్మించిన ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారనీ, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయం లో, రేనాటి పాలేగాళ్లకు , కుంఫనీకి ఇచ్చినందుకు పాలేగాళ్లకు ఇచ్చే భత్యం విషయంలో ప్రారంభంమైనా ఘర్షణలు క్రమేపి సాయధపోరాటాలుగా మారాయియని వారి పోరాట స్ఫూర్తి ఆదర్శం అని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సెల్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి ,మార్కెట్



యార్డు డైరెక్టర్ కొనకండ్ల వెంకటేశ్ ,యువ మోర్చా నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి ,అజేశ్ ,ఓబీసీ ట్రెజరీ బ్రహ్మయ్య గారు,రాజక కార్పొరేషన్ డైరెక్టర్ రామంజి , ఓబీసీ నాయకులు గంగాధర్ ,యువ మోర్చ నాయకులు గంగాధర్,వినస్ ,ఉపేంద్ర కృష్ణ మోహన్ ,నారాయణ స్వామి ,ఓబీసీ జిల్లా కార్యదర్శి గణేశ్, పాల్గొన్నారు.

# సాఫ్ట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ విజయవంతం

**అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 11:** గుత్తి రైల్వే క్రీడామైదానంలో జరిగిన సీజన్ 5 సాఫ్ట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ఐదు జట్లు పాల్గొనడంతో విజయవంతంగా ముగిసినట్లు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ సీజన్‌లో పాల్గొన్న జట్లు:రాయల్ వారియర్స్,11 బడ్డీస్,ఫైర్ బర్డ్స్,డ్రాగన్స్,బ్లాక్ పాంథర్స్ జట్లు పాల్గొన్నాయి.ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు నిర్వహించబడింది. చివరి రోజు అయిన 11వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరిగింది. ప్రతి జట్టు 8 మ్యాచ్‌లు ఆడగా, టోర్నమెంట్ మొత్తం ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది.ఫైనల్స్‌కు రాయల్ వారియర్స్ మరియు ఫైర్ బర్డ్స్ జట్లు చేరుకున్నాయి. టాస్ గెలిచిన రాయల్ వారియర్స్ ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. కేటాయించిన 8 ఓవర్లలో వారు భారీగా 167 పరుగులు సాధించారు.నాగి అద్భుతమైన ప్రదర్శనతో కేవలం 27 బంతుల్లో 108 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. ప్రసాద్ కూడా 11 బంతుల్లో 29 పరుగులు చేసి జట్టుకు మంచి సహకారం అందించాడు.ఫైర్ బర్డ్స్ జట్టు ముందు భారీ లక్ష్యం నిలిఅనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 11 గుత్తి రైల్వే క్రీడామైదానంలో జరిగిన సీజన్ 5 సాఫ్ట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ఐదు జట్లు పాల్గొనడంతో విజయవంతంగా ముగిసినట్లు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ సీజన్‌లో పాల్గొన్న జట్లు:రాయల్ వారియర్స్,11 బడ్డీస్,ఫైర్ బర్డ్స్,డ్రాగన్స్,బ్లాక్ పాంథర్స్ జట్లు పాల్గొన్నాయి.ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు నిర్వహించబడింది. చివరి రోజు అయిన 11వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరిగింది. ప్రతి జట్టు 8 మ్యాచ్‌లు ఆడగా, టోర్నమెంట్ మొత్తం ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది.ఫైనల్స్‌కు రాయల్ వారియర్స్ మరియు ఫైర్ బర్డ్స్ జట్లు చేరుకున్నాయి. టాస్ గెలిచిన రాయల్ వారియర్స్ ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. కేటాయించిన 8 ఓవర్లలో వారు భారీగా 167 పరుగులు సాధించారు.నాగి అద్భుతమైన ప్రదర్శనతో కేవలం 27 బంతుల్లో 108 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. ప్రసాద్ కూడా 11




బంతుల్లో 29 పరుగులు చేసి జట్టుకు మంచి సహకారం అందించాడు.ఫైర్ బర్డ్స్ జట్టు ముందు భారీ లక్ష్యం నిలిచింది 48 బంతుల్లో 167 పరుగులు చేజ్ చేయాల్సి వచ్చింది.అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఫైర్ బర్డ్స్ నిర్నీత 8 ఓవర్లలో 80 పరుగులకె ఆలౌట్ అయింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జై గౌడ జిల్లా అధ్యక్షులు బండారి లక్ష్మణ్ గౌడ్, ఐ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాస బాబు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.కార్యనిర్వాహకులు మహేశ్వర్ (కోచ్ ),(కోచ్ ),రాఘవేంద్ర లు ఈ టోర్నమెంట్ ను విజసవంతంగా నిర్వహించారు..31చింది 48 బంతుల్లో 167 పరుగులు చేజ్ చేయాల్సి వచ్చింది.అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఫైర్ బర్డ్స్ నిర్నీత 8 ఓవర్లలో 80 పరుగులకె ఆలౌట్ అయింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జై గౌడ జిల్లా అధ్యక్షులు బండారి లక్ష్మణ్ గౌడ్, ఐ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాస బాబు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.కార్యనిర్వాహకులు మహేశ్వర్ (కోచ్ ),(కోచ్ ),రాఘవేంద్ర లు ఈ టోర్నమెంట్ ను విజసవంతంగా నిర్వహించారు..

# జ్ఞాపకాల పల్లకిలో 'న్యామద్దల' పూర్వ విద్యార్థులు: 24 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

**చెన్నై కొత్తపల్లి:( మేజర్ న్యూస్):** కాలం పరుగులో ఎక్కడెక్కడో స్థిరపడిన ఆ స్నేహితులంతా ఒక్కటయ్యారు. రెండు దశాబ్దాల క్రితం తాము చదువుకున్న పాఠశాల ముంగిట చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మండలంలోని న్యామద్దల గ్రామ పాఠశాలలో 2002 వ సంవత్సరం పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా జరిగింది.



**ముగిసిన నిరీక్షణ:** దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. గురువందనం: విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా సాదరంగా ఆహ్వానించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించినందుకే తాము నేడు ఉన్నత స్థితిలో ఉన్నామని విద్యార్థులు కృతజ్ఞతలు చాటుకున్నారు. **జ్ఞాపకాల సందడి:** చిన్నప్పుడు చేసిన అల్లరి, కలిసి తిన్న భోజనాలు, పరీక్షల సమయం నాటి టెన్షన్ వంటి విషయాలను గుర్తు చేసుకుంటూ అందరూ నవ్వుల్లో మునిగితేలారు. ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగాలు, వ్యాపారాలు మరియు కుటుంబ విశేషాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. **ముఖ్య ఉద్దేశం:** ఈ కార్యక్రమం కేవలం సరదా కోసం మాత్రమే కాకుండా, తమ గ్రామానికి మరియు పాఠశాలకు ఏదైనా సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశంతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్నేహాన్ని కొనసాగిస్తూ, ఒకరికొకరు తోడుగా ఉండాలని అందరూ నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో 2002 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కదరంపల్లిలో గడ్డివాముల దగ్ధం

**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల పరిధిలోని కదరంపల్లి గ్రామంలో రైతు అంజన్ రెడ్డికి చెందిన రెండు గడ్డివాములు శనివారంరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో అగ్నికి ఆహుతిగా మారాయి.. పది ట్రాక్టర్ల వేరుశనగ మరియు వరిగడ్డి తమ పొలంలో నిలువచేసుకున్నాడు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో రైతుకు లక్షరూపాయలు పైగా నష్టపోయినట్టు రైతు విలేకరులవద్ద ఆవేదనవ్యక్తం చేశాడు.2023లో కూడా తన పొలంలోని వరిగడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారన్నారు. తనకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో

# అనంతవాసులకు చోటు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** యుటిఎఫ్ 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం గుంటూరు లో జరిగింది. ఆదివారందీ జరిగిన ఎన్నికలలో మన జిల్లా కు రెండు ప్రధాన పోస్ట్ లు కేటాయించారు. అందులో మొట్ట మొదటి జిల్లా మహిళా రాష్ట్ర కార్య దర్శి గా దేవేంద్రమ్మ ను, రాష్ట్ర ఆడిట్ కమిటి మెంబెర్ గా రెండవ సారి రమణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందుకు జిల్లా శాఖ వీరికి శుభాకాంక్షలు తెలియచేసింది. దేవేంద్రమ్మ మాట్లాడుతూ.. మన ఊరి బడిని కాపాడు కుందాం, బడి లో ఎన్రోల్మెంట్ పెంచే దానికి దానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని,12 పిఆర్సి కమిటి ని వెంటనే నియమించాలని ఆర్థిక బకాయిలు చిల్లించాలని, పదవీ విరమణ చేసి సంవత్సరం దాటినా వారికీ ఇంత వరకు గ్రాట్యుటీ, పిఎఫ్ మొత్తాలు చెల్లించక పోవడం దుర్మార్గమని వారు బయట అప్పులు చేసి వడ్డీ చెల్లెస్తున్నారని దీనిని అర్థం చేసుకొని వెంటనే వారికి రావలసిన బకాయిలు చెల్లించాలని, ఐ ఆర్ 29 శాతం ప్రకటించి పెండింగ్ డి ఏ లు చెల్లించాలని ఇద్దరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మా జిల్లా కు ప్రాధాన్యత కల్పించి నందుకు రాష్ట్ర శాఖకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య ఉద్యమాభి వందనాలు తెలిపారు.





## ఘనంగా సుదర్శన హోమం



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద విశ్వమాత ఆశ్రమంలో ఏర్పాటు చేసిన లక్ష్మీనారాయణ యజ్ఞ మంటపంలో ఆదివారం శ్రీ సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పురోహితులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి సపిరవారదేవతలకు ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు అనంతరం యజ్ఞ మంటపంలో సుదర్శన హోమం గోపూజ అశ్వ పూజ నిర్వహించారు అనంతరం పూర్ణాహుతి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు ఈ కార్యక్రమంలో రామ్మూర్తి స్వామి శిష్య బృందం కృష్ణ. రాము లతోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు బి అండ్ తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మన్న కార్యదర్శులు గురు రాఘవేంద్ర ప్రసాద్ కోశాధికారులు సత్యనారాయణ నరసింహులు అకౌంటెంట్ వెంకటేశులు గుర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు

## గురుస్వామి వెంకటేష్ లకు నివాళి అర్పించిన టీడీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం లో సుపరిచితుడు, పరమ అయ్యప్ప భక్తుడు, నిత్యం అయ్యప్ప నామ స్మరణను పలికే గురుస్వామి ఎమ్ వెంకటేషులు అనారోగ్యంతో మృతి విషయం తెలుసుకుని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, లాయర్ వెంకటేషులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంతరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొత్తూరు నాగన్న, గోళ్ళ రమేష్, గొర్ల గోవిందురాజులు, డిష్ మురళి, అచ్చువల్లి తిప్పేస్వామి, గౌని మంజునాథ్ రెడ్డి, చల్లా కిషోర్ తదితరులు ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని వారి స్వగృహం వద్ద ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుమారుడు మనోజ్ ను, కుటుంబ సభ్యులను కలసి పరమార్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగు ఇవ్వాలి

### అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### – ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ,బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా ఆనందకరమని, బిజెపి యువ నాయకుడికి అశోక్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నానని, సంక్రాంతి పండుగ అంటే కేవలం పండుగ మాత్రమే కాదు అని, రైతు ఆరు నెలలు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చి కుటుంబం అంతా ఎంతో ఆనందంతో చేసుకునే పండుగ అన్నారు. సంస్కృతి ఆచారాలను పాటిస్తూ గంగిరెద్దులతో, గొబ్బెమ్మలతో ఊరంతా సంతోషంగా జరుపుకుంటారని ప్రతి ఒక్కరు పండుగ రోజు మీ ఇళ్ల ముందు ముగ్గులు వేసి పిల్లలు వారసత్వం సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలని కూటమి ప్రభుత్వం వచ్చాకా ప్రతి ఒక్కరు ఎంతో సంతోషంగా వున్నారని, కుటుంబ వ్యవస్థను కాపాడే విధంగా మాతృమూర్తులు అందరు మీ పిల్లలకు నేర్పించాలని, భారతదేశంలో స్త్రీ కి ఎంతో విలువ ఇస్తారని మీ



పిల్లలకు స్త్రీల పట్ల గౌరవం ఇచ్చేలా పెంచాలని, ప్రతి రోజు కుటుంబం తో కలిసి ఒకసారి అయినా భోజనం చేసి మాట్లాడుకోవాలి, పిల్లలతో స్నేహ భావంతో ఉండాలని, పిల్లలో ఆత్మ విశ్వాసం,ఆత్మ స్థైర్యం తో నింపాలని వారు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని, న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ హాస్పిటల్ ఆర్ఎంఓ డా. హేమలత , భరత నాట్యం డా. హరిత పాల్గొనున్నారు. గెలుపొందిన వారికి వాషింగ్ మిషన్,కూలర్, డిన్నర్ సెట్, టేబుల్ ఫ్యాన్, ప్రెజర్ కుక్కర్ ఇడ్లీ కుక్కర్, ఐరన్ బాక్స్ వాటర్ హీటర్ మొదటి ఎనిమిది మందికి బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్ర,సాయి వివేక్, శ్రీధర్, రవికుమార్, లక్ష్మీ నారాయణ,తరుణ్, కుమార్ అయ్య, చంద్రమోహన్ రెడ్డి, కాటమయ్య, మురళి, రఘు, స్వాతి,శ్రీ విద్య,వెంకటేష్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం

### గ్రామీణ క్రీడా పోటీలను

### ఘనంగా ప్రారంభించిన హరీష్ బాబు, పరిసె సుధాకర్

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా డీఎస్డివో బీ. కిషోర్ ఆహ్వానం మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా ధర్మవరం పట్టణం కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు -- సంప్రదాయ క్రీడల పోటీలు మొదటి రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మరియు టీడీపీ ధర్మవరం పట్టణ అధ్యక్షులు పరిసె సుధాకర్ నేత ముఖ్య అతిథులుగా హాజరై, అంతర్ గ్రామీణ క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ జీవనశైలికి ప్రతీకలైన సంప్రదాయ ఆటలు నేటి తరం మరచిపోకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా.... స్కిప్పింగ్ (తాడు ఆట), తొక్కుడు బిళ్ల, కర్ర సాము, ఏడు పెంకుల ఆట, తాడు లాగుడు, గాలిపటాల పోటీలు వంటి అనేక సంప్రదాయ క్రీడలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా, హరీష్



బాబు మరియు పరిసె సుధాకర్ స్వయంగా పిల్లలతో కలిసి క్రీడల్లో పాల్గొని వారిలో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తిని నింపారు. పిల్లల ఆనందం, గ్రామస్తుల ఉత్సాహం ఈ కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన తెలుగు సంస్కృతి, గ్రామీణ సంప్రదాయాలు, ఆటలు మన గుర్తింపు. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. పిల్లలు క్రీడల ద్వారా ఆరోగ్యంగా, క్రమశిక్షణతో ఎదగాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందేళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** వందేళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని, జనవరి 18న ఖమ్మంలో జరిగే 100 సంవత్సరాల వేడుకల బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ శ్రేణులకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు ప్రచారంలో భాగంగా మూడు రోజులుగా సాగుతున్న ప్రజానాట్యమండలి సాహిత్య జీపు జాత కళ్యాణ దుర్గం చేరుకొని టీ సర్కిల్, గాంధీ చౌక్ లో కమ్యూనిస్టు పార్టీ విశిష్టతను వివరిస్తూ విప్లవ గేయాలు ఆలపించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం పురుడు పోసుకోవడంలో, జాతీయ ఉద్యమ పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించింది అన్నారు. దున్నేవాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచింది అన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ సిపిఐ ఉద్యమ ఫలితమే అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, సామ్య వాదం, సామాజిక న్యాయం లాంటి మౌలిక భావజాలం తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్ర పోషించింది అని దేశ ప్రజలకు ఇదే నేటి రాజ్యాంగ స్ఫూర్తి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల ఐదు వందల మంది ప్రాణాలు అర్పించి 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారు అన్నారు.



రాయలసీమ కృష్ణ జలాల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం, నీవేషణ స్థలాలు పక్కా ఇల్లు కోసం అనేక ఉద్యమాలు నిర్మించింది అన్నారు. భూస్వాములు, ముటాతత్వ ఆగడాలు ఫ్యాక్షన్ హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఐ అనేక ప్రజా స్వామిక ఉద్యమాలు నిర్మించింది అన్నారు. ఈ సందర్భంగా మతోన్మాద, సామ్రాజ్యవాద, పెట్టబడిదారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలి అన్నారు. ప్రజా ఉద్యమాల గొంతుక ప్రజానాట్యమండలి అని, అభ్యుదయ సాంస్కృతిక సాహిత్యాన్ని ప్రజలకు అందించిన ఘనత ప్రజానాట్యమండలి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం, సెట్టూరు మండల కార్యదర్శిలు నాగరాజు నాయక్, తిమ్మరాయుడు పట్టణ, బ్రహ్మసముద్రం మండల సహాయ కార్యదర్శి లు బుడెన్, రాంబాబు వ్యాకాస అధ్యక్షులు బిసలప్ప జయ రాములు ప్రజానాట్యమండలి నాయకులు మల్లికార్జున, కుళ్లాయప్ప, నాగరాజు తిప్పేస్వామి, పుల్లయ్య ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# కోచింగ్ క్యాంపు క్రీడాకారులకు క్రికెట్ పోటీలు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు రెండు రోజులుగా సింగల్ వికెట్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఆదివారం అండర్ 19 విభాగంలో నరసింహ, అండర్ 16 విభాగం లో దేవేంద్ర, అండర్ 12 విభాగం లో శివాజీ విజేతలు అయ్యారు. సంక్రాంతి సంబరాలు లో భాగంగా ఏసీఏ సబ్ సెంటర్ క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. అలాగే కదిరి మండల క్రికెట్ సంఘం తరఫున కార్యదర్శి ఎల్లప్ప క్రీడాకారిణి ధరణి కి బ్యాట్ అందజేశారు. అలాగే ప్లేయర్స్ వెల్ఫేర్ కమిటీ తరఫున క్రీడాకారులకు బ్లూ టూత్ స్పీకర్, మైక్ ను అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ముబారక్, కోచ్ నజీర్, ప్లేయర్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాలకు నిధులు విడుదలపై మంత్రి సవితకు ధన్యవాదాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** చేనేత సహకార సంఘాలకు మంత్రి సవిత సంక్రాంతి శుభవార్త అందించినందుకు ఏపీ పద్మశాలి సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు మంత్రి సవితమ్మ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు రూ. 5 కోట్ల బకాయిల విడుదలకు మంత్రి సవిత ఆదేశించడంతో బకాయిల చెల్లింపునకు ఆప్కో నిర్ణయం శుభ పరిణామం అన్నారు. చేనేత సహకార సంఘాల ఖాతాల్లో రూ. 5 కోట్ల బకాయిల జమ, గత నెలలో రూ. 2.42 కోట్ల బకాయిలను ఆప్కో చెల్లించడం పై ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్య వేదిక అధ్యక్షులు ఆర్. మహాదేవ ప్రసాద్, ఏ.వి. రమణ, జొన్నా నాగభూషణం, దేవరకొండ నరసింహులు, బోనాల మారుతీ ప్రసాద్, సదాశివ, శ్రీనివాసులు,మిద్దె నాగరాజు, సాయిప్రసాద్, బండా రాజప్ప, ఈశ్వరప్రసాద్, జానపాటి సత్యనారాయణ సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న చోలసముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి,వడ్డే రాజు.వడ్డే తిమ్మప్ప



**కూడేరు మేజర్ న్యూస్:** బ్రిటిష్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రజల హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న గారి 219వ జయంతి వేడుకలు ఆదివారం ఊరవకొండ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చోళ సముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త వడ్డే రాజు, వడ్డే తిమ్మప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తొలి నాటి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి నేతృత్వంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి రైతుల పక్షాన పోరాడారని వారు ఆదర్శనీయులు అని పేర్కొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఆదివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో వడ్డే ఓపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జరిపిటి రవీంద్ర మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను గడగడ లాడించిన వడ్డె ఓబన్న స్వాతంత్రం తీసుకురావడంలో ప్రత్యేకంగా పోరాడిన మహెూన్నత నాయకుడని తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ప్రాణత్యాగానికి కూడా సిద్ధమంటూ స్వసంత్రం తీసుకొ చ్చిన మహెూన్నత నాయకుడని, ఆయన అడుగుజాడల నడచి, ప్రతి సంవత్సరం గ్రామాల వారీగా జయంతి వేడుకలను ముందుకు తీసుకువెళ్లి వడ్డే ఓపెన్ జయంతి అత్యంత వైభవంగా జరపాలని కోరారు. తెలుగు రాష్ట్రాలలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరుపుతు న్నారంటే స్వతంత్ర రావడానికి ఎంత పోరాటం చేశాడో ఒక్కసారి ఆలోచించాలి మనమందరం కూడా వడ్డెర ఐక్యతను ప్రతి ఒక్కరూ వడ్డెర హక్కులను జాతి తరపున సద్వినియోగం చేసుకొని, ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పల్లపు ప్రతాప్, నాగభూషణ, కే. చెన్న కేశవులు,నరసింహులు, వెంకటయ్య ( అంజి),విశ్వనాథ్, పల్లపుసాయి, కే చంద్ర,గంగరాజు, నాగేంద్ర, రామంజి, కిష్ట, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుక



**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ కేంద్రం లో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుక ను మండలం ఉన్న వడ్డే కుటుంబాలు మండల స్థాయి లో ఓబన్న జయంతి నిర్వహించారు ఈ వేడుక కు ముఖ్య అతిథిగా గుడిబండ సర్పంచ్ జి బి కరుణాకర్ ఎంపీటీసీ వలిజా శశిధర్ మైనార్టీ నాయకుడు షబ్బీర్ ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు వీరి ఆధ్వర్యంలో భీమ్ రాజ్ వెంకటేష్ మంజునాథ్ నాగరాజు రామ్ చంద్ర హనుమంతు గంగప్ప విజయ్ కుమార్ వెంకటస్వామి అంజమ్మ జ్యోతి మసిఅమ్మ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓపన్న జయంతి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

### ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు

# వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**హిందూపురం మేజర్ న్యూస్:** - రేనాటి వీరుడు స్వతంత్ర సమరయోధులు వడ్డెర ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న 219 వ జయంతి ని హిందూపురం శ్రీకశీతపురం ఓబన్న సర్కిల్ నందు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డె సంగం నాయకులు రంగప్ప, ప్రసాద్, కొల్ల కుంట ఆంజనప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి పరిగి హనుమప్ప, కౌన్సిలర్ దుర్గ మంజుల, దుర్గ నవీన్, శ్రీనివాసులు, నాగరాజు, దుర్గ నాని మాట్లాడుతూ ఓబన్న జీవిత చరిత్ర ఆయన చేసిన పోరాటం ప్రజల కోసం చేసిన కృషి రాబోవు రోజుల్లో వడ్డెర యువతకు ఆదర్శశీగా నిలవాలి అని ఆయన్ని స్మరించు కుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకోని వెళ్ళాలి అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఓబన్న జయంతి అధికారికంగ వేడుకలు చేయడం చాలా సంతోషం అని సీఎం చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, బీసీ వెల్ఫేర్ మినిస్టర్ శ్రీమతి సవితమ్మ కు ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ సంగం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు ప్రెస్



వెంకటేష్ ఆధ్వర్యంలో గజ మాల వేసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డి. ఈ. రమేష్ కుమార్, సీనియర్ నాయకులు నాగరాజు, అమర్నాథ్, ఎమ్మెల్యే పిఎ బాలాజీ , కౌన్సిలర్లు రాఘవేంద్ర, అంజలి రమేష్ రెడ్డి, గిరీష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వార్థ రెడ్డి ,రూరల్ కన్వీనర్ హెచ్ ఎన్ రాము, లేపాక్షి ఆలయ కమిటీ చెర్మన్ కరణం రమానందన్, సునీల్ కుమార్, వాసు, చౌదరి ,మొదశివ, గంగాధర్, అంజి, పవన్, మల్లికార్జున, బోయశంకర్, శంకర్ ,శివ, గోవిందా, జ్యోతి, కుమార్ , మల్లి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్కా మటుమాయం చేస్తాం...

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో మట్కాను పూర్తిస్థాయిలో మటుమాయం చేస్తామని అర్బన్ సీఐ ఆరోహణరావు అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం అర్బన్ సిఐ ఆరోహణరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు తాడిపత్రి పట్టణంలోమట్కా అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పలు ప్రదేశాల్లో నిర్వహిస్తున్న మట్కా స్థావరాలు గుర్తించి దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా జరుగుతున్న దాడులు భాగంగా దాదాపు 50 మంది పై కేసులు నమోదుచేసి నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే గురువారం గాంధీ కట్ట వద్ద జరిగిన దాడుల్లో మకంధర్ ఆరి భాష, మఖందర్ మునీర్ అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ. 1లక్ష నగదు, పెన్నులు మట్కా, చీటీలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. నగదు మరో నలుగురు మట్కా బీటర్లు పరారైనట్లు తెలిపారు. పరారైన వ్యక్తులు త్వరలో స్టేషన్ కు హాజరుకావాలని లేనిపక్షంలో పట్టణ బహిష్కరణ, రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.నాయకుల బలం



అండదండలు ఉన్నాయి అని చెప్పుకుంటూ మట్కా నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించి లేదని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మట్కా మహమ్మారిని అడ్డుపెట్టుకొని అక్రమ ఆస్తులు సంపాదించినట్లు ఆధారాలు రుజువైతే ప్రభుత్వం జప్తు చేసుకోవడం జరుగుతుందన్నారు.మట్కా ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. మట్కా ఆడితే చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అణిచివేస్తామని తెలిపారు.

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**చిలమత్తూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో రేనాటి వీరుడు తొలితరం స్వాతంత్ర్య సమరయోధులు వడ్డెర ముద్దుబిడ్డ వడ్డె ఓబన్న జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు



వడ్డెర యువత ఏకమై మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి జయహో వడ్డె ఓబన్న అంటూ నినాదాలు చేశారు. స్వతంత్ర సంగ్రామంలో ఓబన్న వీరత్వాన్ని కొనియాడారు. రాబోయే రోజుల్లో వడ్డెర యువత మరిన్ని కార్యక్రమాలు చేస్తూ వడ్డెరల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## అసంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టడానికే డ్రోన్ కెమెరాలు

### డి.ఎస్.పి నర్సింగప్ప

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 11:** మండల పరిధిలోని దేవగానపల్లి, నాగనపల్లి కర్ణాటక సరిహద్దు ప్రాంతం బయలు ప్రదేశంలో డి.ఎస్.పి



నర్సింగప్ప నేతృత్వంలో మడకశిర రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచడానికి డ్రోన్ కెమెరాలను ఎగరవేశారు. ఇకపై పేకాట రాయల్లు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన వారిని పట్టుకోవడానికి డ్రోన్ కెమెరాలు ఉపయోగపడతాయని డి.ఎస్.పి నర్సింగప్ప తెలిపారు. అతి త్వరలో సరిహద్దు ప్రాంతాలు బయలు ప్రదేశంలో స్థానిక పోలీసులు డ్రోన్ కెమెరా ని ఉపయోగించి అసాంఘిక కార్యక్రమాల పైన మెగా పెంచడానికి ఎంతో ఉపయోగమని వారు తెలియజేశారు. డ్రోన్ కెమెరాల పైన పూర్తి అవగాహనను స్థానిక పోలీసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్ కుమార్, ఏఎస్ఐ రామాంజనేయులు, రమణ కానిస్టేబుల్ శ్రీనాథ్ ఇతర పోలీస్ సిబ్బందిలో తదితరులు పాల్గొన్నారు.

## నిఘా డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండలం లోని లో భూతప్ప కనుమ క్రాస్ వద్ద పెనుగొండ డిఎస్పి మడకశిర సీఐ గుడిబండ ఎస్పై రాజ్ కుల్లాయప్ప పోలీస్ శాఖ ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి అక్కడ అసాంఘిక పనులకు లోబడితే వారిపై గుర్తించి బహిరంగ ప్రదేశంలో




మద్యం తాగుతున్న వారి పైన కేసు నమ్మెదు చేయడమైనది తెలుపగా ఇప్పటి నుండి మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, కోడిపందాలు, మద్యం తాగడం చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసినచో వారి పై డ్రోన్ సహాయంతో నిఘా పెట్టి గుర్తించి వారిని కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే జేసీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. పట్టణంలోని



జయనగర్ కాలనీలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓపెన్ నా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. వడ్డెర కులస్తుల తో కలిసి వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల తో ఘనంగా నివాళులర్పించారు. అలాగే మాంగల్య కళ్యాణమండపం నందు బేల్దారి సంఘం 6వ వార్షికోత్సవం సందర్భంగా సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండల పరిధిలోని తెరన్నపల్లి గ్రామం లో పెద్దమ్మ అమ్మవారి దేవర కు హాజరయ్యారు.అక్కడ అమ్మవారి కి ప్రతేకపూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు, కార్యకర్తల నివాసలా వద్ద కు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అసత్య ఆరోపణలపై

## సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి

### మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్షణ అడిష నల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ దేవరాజ్ పై ఇటీవల ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ అంశంపై మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజుపై వచ్చిన ఈ ఆరోపణల నేపథ్యంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సంబంధిత అంశాలపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఎలాంటి ఆధారాలులేకుండా తప్పుడు ఫిర్యాదులతో ఒక బాధ్యతా యుతమైన దళిత అధికారిని మానసికంగా వేధించడం తప్పుడు పిర్యాదు దారులకు సమంజసం కాదని అభిప్రాయ పడుతున్నట్లు తెలిపారు. నిజా నిజాలు తేల్చేవిధంగా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, తప్పులేనిపక్షంలో సంబంధిత అధికారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు ఆనంద్,యంఈఎఫ్ సలహా దారులు యల్లంరాజు, కదిరి డివిజన్ వైస్ ప్రెసిడెం ట్ చిన్నపయ్య, రామకృష్ణ, బి సి నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఆగి ఉన్న కారును

# ఢీకొన్న ద్విచక్ర వాహనం..

### ద్విచక్ర వాహనదారుడు పరిస్థితి విషమం




**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన కుందుర్పి లో రోడ్డుపక్కన ఆగి ఉన్న కారును ఢీకొన్న ద్విచక్ర వాహనదారుడు తీవ్రగాయాల పాలైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మార్కెట్ సమీపంలోని కిరాణా షాప్ ఎదురుగా రోడ్డుకు పూర్తిగాపక్కకు ఆగిఉన్న ఎర్టిగా కారును మద్యం మత్తులో వేగంగా ద్విచక్ర వాహనంలో వచ్చి ఢీకొట్టడంతో ఆగి ఉన్నకారు అద్దం పగిలి కారు దెబ్బతియింది. మండల పరిధిలోని శ్రీమజనపల్లికి చెందిన ఓబన్న ద్వితీయ కుమారుడు హర్ష సొంత పనిమీద కుందుర్పి గ్రామానికి వచ్చి శ్రీమజనపల్లి కి వెళుతుండగా కుందుర్పి టౌన్ లో మార్కెట్ సమీపంలో కిరాణషాప్ ఎదురుగా ఆగి ఉన్న కారును ఢీకొనడంతో తీవ్రంగా రక్తస్రవం అయింది. స్థానికులు కుందుర్పి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో 108 సహాయంతో కళ్యాణదుర్గం ప్రభుత్వసుపత్రి కి తరలించారు. రోడ్డుకి ఇరువైపులా వాహనాలు ఆగి ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. స్థానిక పోలీసులు చర్యలు తీసుకుని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాహనదారులు వారి వాహనాలను ఇంటిముందు నిలబెట్టుకోవడం వల్ల ప్రమాణాలు చోటుచేసు కుంటున్నాయి. పోలీసులు చర్యలు తీసుకుని వాహనాలు రోడ్డుకి ఇరువైపులా లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వైభవంగా 219వ వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 11:** మండల పరిధిలో వీరాపురం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలను వీరాపురం వడ్డెర కుల బాంధవుల ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం



నాయకులు శ్రీనివాసులు, గోవిందరాజులు, గోపి, హనుమ, సుబ్బరాజు, చంద్రు, శ్రీనివాసులు మరియు వడ్డెర సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లోఅధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వడ్డే ఓపన్న జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దేవర కార్యక్రమనికి హాజరై వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని తెరన్నపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన పెద్దమ్మ అమ్మవారి దేవర కార్యక్రమనికి వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి



కొనుదుల రమేష్ రెడ్డి హాజరైయారు.అమ్మవారి కి ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువు లేని పల్లె.. నిస్సారమవుతున్న నేల



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** రైతుకు నిజమైన బలం పశువులే,పొలానికి శక్తినిచ్చే పెంట కుప్పలు నేడు గ్రామాల్లో కనిపించకుండా పోతున్నాయి. ఇది కేవలం ఒక మార్పు కాదౌ పల్లెటూరి ఆర్థిక వ్యవస్థకు ప్రమాద సంకేతం ఒకప్పుడు పల్లెల్లో తెల్లవారుజామున పశువుల గంటల శబ్దమే రోజుకు ఆరంభం. రైతు ఇంటి ముందున్న పశువుల పాక కేవలం పాలు ఇచ్చే స్థలం కాదు ,అది ఆ కుటుంబానికి రోజువారీ ఆదాయం,పొలానికి ప్రాణం,పల్లెకు ఆర్థిక ఆధారం. కానీ నేడు పరిస్థితి మారింది.ట్రాక్టర్ల శబ్దంలో ఆవుల అంకెలు, ఎద్దుల రంకెలు మెల్లగా మూగబోతున్నాయి.ఫలితంగా శతాబ్దాలుగా భూమికి బలాన్నిచ్చిన పశువుల ఎరువు కనుమరుగవుతోంది.ఇది ఒక సాధారణ మార్పు కాదు వ్యవసాయాన్నే సంక్లిష్టం చేసే పరిస్థితి..

## నేలతల్లికి పశువే ప్రాణం

సారవంతమైన నేలలో కనీసం 1% సేంద్రియ కర్బనం ఉండాలి.కానీ నేడు రసాయన ఎరువుల అధిక వాడకం వల్ల ఇది 0.5% కంటే తక్కువకు పడిపోయింది, నేలలు సారం కోల్పోతున్నాయి..

పశువుల ఎరువు అంటే కేవలం పోషకాలు కాదు నేల మృదుత్వాన్ని కాపాడుతుంది నీటిని పట్టి ఉంచే శక్తిని పెంచుతుంది,మేలు చేసే సూక్ష్మజీవులను పెంచుతుంది,పశువుల ఎరువు వాడితే,నేల నీటిని నిల్వ ఉంచే శక్తి సుమారు 30% వరకు పెరుగుతుంది,తక్కువ వర్షం వచ్చినా పంట నిలబడగలుగుతుంది,కోట్లాది మేలు చేసే సూక్ష్మజీవులు నేలలో చురుకుగా పనిచేస్తాయి..పెంట లేకపోతే రైతు రసాయన ఎరువులపై ఆధారపడాల్సి వస్తుంది. దీంతో నేల కఠినమవుతుంది సాగు ఖర్చు పెరుగుతుంది..

## మాయమవుతున్న మేత భూములు

ఒకప్పుడు ప్రతి గ్రామంలో పశువుల మేత భూములు భూములు ఉండేవి.
నేడు అవి ఆక్రమణలకు, రియల్ ఎస్టేట్‌కు బలవుతున్నాయి.
దేశంలో పశుగ్రాసం కొరత సుమారు 40% వరకు ఉంది అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు..
మేత సాగు చేసే రైతులకు సరైన ప్రోత్సాహకాలు లేవు
ట్రాక్టర్లు వచ్చాయని ఎద్దులు అవసరం లేదనుకోవడం పెద్ద తప్పిదంగా మారింది..

## పాల ధరలు రైతును ముంచుతున్న మార్కెట్

భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి దేశం.కానీ పాలు పితికే రైతు మాత్రం కష్టాల్లోనే ఉన్నాడు.గత ఐదేళ్లలో దాణా, మందుల ధరలు 60% పైగా పెరిగాయి,పాల ధర పెరిగింది కేవలం 10% మాత్రమే,పంటలకున్నట్లుగా పాలకు కనీస మద్దతు ధర లేదు ప్రైవేట్ డైరీలు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తూ రైతును నష్టపరుస్తున్నాయి..

## మహిళల ఆర్థిక స్వేచ్ఛకు దెబ్బ

పశుపోషణ అంటే గ్రామీణ మహిళల చేతిలో ఉండే రోజువారీ ఆదాయ వనరు.పాల అమ్మకం ద్వారా వచ్చే డబ్బుతోనే కుటుంబ ఖర్చులు నడుస్తాయి.పశువులు తగ్గితే మహిళల ఆర్థిక స్వేచ్ఛ దెబ్బతింటుంది.రైతు కుటుంబం చిన్న అవసరాలకూ కూడా అప్పులపై ఆధారపడాల్సి వస్తుంది

## ఇప్పుడు చేయాల్సింది ఏమిటి?

ప్రభుత్వం పశుపోషణను“అనుబంధ రంగం”గా కాకుండా వ్యవసాయానికి ప్రాణధారంగా గుర్తించాలి. దానికి తీసుకోవాల్సిన ప్రధాన చర్యలు
పశువుల ఎరువు వాడే రైతులకు సేంద్రియ బోనస్ ఇవ్వాలి,
పాలకు శాస్త్రీయంగా లెక్కించిన మద్దతు ధర ప్రకటించాలి
గ్రామాల్లో మేత భూములను రక్షించి పశుగ్రాసం పెంచాలి
సహకార డైరీలను బలోపేతం చేసి మధ్యవర్తుల దోపిడీ అరికట్టాలి
పెంట తగ్గితే , రసాయనాల వాడకం పెరుగుతుంది
రసాయనాలు పెరిగితే సాగు ఖర్చు పెరుగుతుంది
ఖర్చు పెరిగితే అప్పులు పెరుగుతాయి
ఇది ఒక విషవలయంగా మారి పుడమిని,పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది , రైతుకు ఆర్థిక భారంగా మారుతుంది..
పశువును భారం అనుకుంటే రేపటి వ్యవసాయమే భారం అవుతుంది.
పల్లెలో పశువు ఉంటేనే నేలకు బలం, రైతుకు ప్రాణం,దేశానికి క్షేమం.





## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా పుట్టపర్తి లో ఆదివారం జరిగిన వైయస్సార్సీపి సంస్థ గత సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి,ఫయాజ్ భాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష పుట్టపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మర్యాదపూర్వం కలిశారు. పలు రాజకీయ అంశాలను చర్చించినట్లు తెలిపారు.
68

